


తెలంగాణ ప్రభుత్వం
మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్
బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా
ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి
CHILD LINE 1098 NIGHT & DAY
24 HOUR NATIONAL HELPLINE
పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా
కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా
1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి



IN ANY EMERGENCY
DIAL
100
TELANGANA POLICE
www.tspolice.gov.in
@Telangana State Police



రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



# వెన్నెల - 4


# తెలుగు వాచకం

## తొమ్మిదో తరగతి

(ఇతర మాధ్యమాల వారికోసం)

**Free**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

# పైడిమర్రి వేంకట సుబ్బారావు



బడి కార్యక్రమాలు ప్రార్థనతో ప్రారంభమవుతాయి. ప్రార్థనలో "వందేమాతరం", మన రాష్ట్ర గీతం, మన జాతీయ గీతం "జనగణమన" పాడుతాం. ప్రతిజ్ఞ చేస్తాం. ప్రతిజ్ఞ రాసింది ఎవరో తెలుసా! పైడిమర్రి వేంకట సుబ్బారావు. ఈయన నల్లగొండ జిల్లా అన్నెపర్తిలో 1916 జూన్ 10న పుట్టాడు. రాంబాయమ్మ, రామయ్య ఈయన అమ్మానాయనలు. చిన్నప్పటి నుండి దేశభక్తి ఎక్కువ. తను పుట్టిన నేల మీద గౌరవం ఎక్కువే. అలా పెరిగిన పైడిమర్రి ట్రెజరీ శాఖలో పనిచేశాడు.

విశాఖపట్నంలో పనిచేస్తున్నప్పుడు 1962లో చైనా యుద్ధం వచ్చింది. చైనా ప్రభుత్వం ఆ దేశ విద్యార్థులకు, యువకులకు దేశభక్తి కలిగించే పాఠాలు పెట్టారు. మన విద్యార్థులకు కూడా అలాంటి పాఠాలు, పాటలు ఉండాలనుకున్నాడు. అందుకే ప్రతిజ్ఞ రాశాడు.

పైడిమర్రి రాసిన ఈ ప్రతిజ్ఞ 1963లో ఆనాటి ప్రభుత్వం అధికారికంగా పాఠ్య పుస్తకాలలో చేర్చింది. ప్రతిరోజు ప్రార్థనలో విద్యార్థులచే చదివించాలని ఉత్తర్వులు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రతిజ్ఞను ఇంగ్లీష్‌తోపాటు భారతీయ భాషల్లోకి అనువాదం చేయించింది. జనగణమన, వందేమాతరం లాగా ప్రతిజ్ఞకు కూడ అంత గుర్తింపు వచ్చింది.

పాఠ్య పుస్తకాలు ఉన్నంత కాలం సుబ్బారావు పేరు నిలిచే ఉంటుంది. ట్రెజరీ అధికారిగా పనిచేసిన పైడిమర్రి 1971లో ఉద్యోగ విరమణ చేశాడు. తర్వాత హోమియో వైద్యుడిగా నల్లగొండ పట్టణంలో దవాఖాన నడిపాడు. రోగులకు పైసలు తీసుకోకుండా మందులు ఇచ్చేవాడు.



పైడిమర్రికి తెలుగుతో పాటు సంస్కృతం, ఉర్దూ, పారసీ, ఇంగ్లీష్, అరబ్బీ భాషలు కూడ వచ్చు. కవిత్వం రాశాడు, కథలు రాశాడు. అరబ్బీలోని కవిత్వాన్ని తెలుగులోకి అనువదించాడు. చాల తెలివైనవాడుగా గుర్తింపు పొందాడు. 1988 ఆగస్ట్ 13న చనిపోయాడు. ఇంత గొప్ప మనిషి మన తెలంగాణ వాడు కావడం మనకు ఎంతో గర్వకారణం కదా!

# కళారత్నాలు


**1. మిద్దె రాములు :**



1939 - 2010

ఆధునిక కాలంలో ఒగ్గుకథకు చిరునామాగా నిలిచిన మిద్దెరాములు రాజన్న సిరిసిల్ల జిల్లా హనుమాజీపేటలో జన్మించాడు. అతనికి చిన్నతనం నుండే పాటంటే ప్రాణం. కళలంటే వల్లమాలిన అభిమానం. తాను చూసిన కళారూపాలలో కొన్ని మార్పులు చేర్పులు సొంతంగా చేసుకొనేవాడు. సాధనతో అభినయంతో కొత్తపోకడలను చూపించేవాడు. ఎల్లమ్మకథ, మల్లమ్మకథ, బాలనాగమ్మకథ, సారంగధర, దేసింగు రాజుకథ వంటివి ప్రదర్శించి లక్షలాది ప్రేక్షకుల మన్ననలు పొందాడు. మధ్యమధ్యలో చక్కని హాస్యాన్ని పండించేవాడు. దేశవిదేశాల్లో వేలకొద్ది ప్రదర్శనలిచ్చాడు. పల్లె నుండి ఢిల్లీ వరకు పలు ప్రశంసలు, సన్మానాలు పొందాడు. విదేశాల గౌరవ సత్కారాలకు పాత్రుడైనాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'హంస' అవార్డుతో, తెలుగు విశ్వవిద్యాలయం 'కళాపురస్కారం'తో సత్కరించాయి. రాజీవ్ ప్రతిభా పురస్కారాన్ని అందుకొన్నాడు.


**2. నటరాజ రామకృష్ణ :**



31-03-1923
07-06-2011

నాట్యకళకు తన జీవితాన్ని అంకితం చేసిన సుప్రసిద్ధ నాట్యాచార్యులు నటరాజ రామకృష్ణ. నాట్యాచార్యుడు, రచయిత అయిన రామకృష్ణ హైదరాబాదులో స్థిరపడ్డాడు. చిన్ననాటి నుండే నాట్యకళపై మక్కువను పెంచుకొన్న ఈయన ఎందరో గురువులనాశ్రయించి కళారహస్యాలను తెలుసుకొన్నాడు. సాధన చేశాడు. 18 సం॥ల వయసులోనే ఈయనిచ్చిన నాట్య ప్రదర్శనకు మెచ్చి మరాఠా ప్రభుత్వం 'నటరాజ' బిరుదుతో సత్కరించింది. పరిశీలన, పరిశోధనా దృష్టిగల ఈయన 400 సం॥ నాటి ఆంధ్రనాట్యాన్ని, 700 సం॥లనాటి కాకతీయుల పేరిణి శివతాండవాన్ని పునరుద్ధరించాడు. ఎందరికో శిక్షణనిచ్చాడు. దేశవిదేశాలలో ఎన్నో ప్రదర్శనలిచ్చాడు. చిందు యక్షగానం, తప్పెటగుళ్ళు, వీరనాట్యం ప్రాచుర్యంలోకి రావడానికి కృషిచేశాడు. దాదాపు 40 గ్రంథాలు రాశాడు. పద్మశ్రీ, కళాప్రపూర్ణ, రాజ-లక్ష్మీ పురస్కారాలు అతనికి లభించాయి.


**3. కాపురాజయ్య :**



06-04-1925
20-08-2012

చిత్రకళారంగంలో తన చిత్రానికి శాశ్వత స్థానం కల్పించుకున్న కాపురాజయ్య సిద్ధిపేట జిల్లాలోని పారుపల్లివాడలో జన్మించాడు. స్వయంకృషితో, నిరంతర సాధనతో అంతర్జాతీయ చిత్రకారుడిగా ఎదిగాడు. తెలంగాణ జీవితాన్ని ప్రతిబింబించే వేలాది చిత్రాలు అతని కుంచె నుండి వెలువడ్డాయి. గోపికా బోనాలు, బతుకమ్మ చిత్రాలు ఆయనకు ఖండాంతర ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. విదేశీ పత్రికల్లో ఈయన చిత్రాలు దర్శనమిస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'రజతపత్రం'తో, 'చిత్రకళా ప్రపూర్ణ' పురస్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం 'సీనియర్ ఫెలోషిప్'తో, అఖిల భారత లలిత కళాసమితి 'కళావిభూషణ్' బిరుదుతో సత్కరించాయి.

**4. చిందు ఎల్లమ్మ :**



1923 - 2005

చిందుకళ పేరు చెప్పగానే చప్పున స్ఫురించేది చిందుల ఎల్లమ్మ. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం అమ్దాపూర్‌లో జన్మించింది. కళారూపాన్నే తన ఇంటిపేరుగా మార్చుకొన్న ఈమె మొదటి పేరు సరస్వతి. నాలుగు సంవత్సరాల వయసులోనే బాలకృష్ణుని వేషంతో రంగ ప్రవేశం చేసింది. తాతగారే తొలిగురువు. రంభ, సీత, లక్ష్మి, సావిత్రి వంటి వేషాలు ధరించేది. అవసరాన్నిబట్టి పురుషపాత్రలను కూడా పోషించేది. దాదాపు 56 కథలను యక్షగానాలుగా ప్రదర్శించింది. ఈమెకు గొప్ప జ్ఞాపకశక్తి ఉండేది. తాను వేసే పాత్రల మాటలను ఒక్కసారి వింటే మరచిపోయేదికాదు. తెలుగునాటనే కాకుండా మహారాష్ట్ర ప్రాంతంలో న్యూఢిల్లీలోనూ ప్రదర్శనలిచ్చింది. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా చిందుకళను మాత్రం వదలలేదు. తన కళారంగ సేవకు గుర్తింపుగా 'హంస' పురస్కారాన్ని అందుకొంది.

SCERT TELANGANA

# వెన్నెల - 4

## తెలుగు వాచకం (ద్వితీయభాష)

## తొమ్మిదో తరగతి

### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** పూర్వ అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, యూనివర్సిటి ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్.

### సమన్వయం, విషయనిపుణులు

**శ్రీమతి తహసీన్ సుల్తానా,**
ప్రొఫెసర్,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు కో-ఆర్డినేటర్,
ఎస్.సి.ఇ.ఆర్.టి.,
తెలంగాణ.

**చిత్రాలు : కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. వేంకటేశ్వరనగర్, నల్లగొండ జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**శ్రీమతి ఎ. శ్రీదేవసేన,** ఐ.ఎ.ఎస్.,
సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ,
తెలంగాణ.

**శ్రీమతి ఎం. రాధారెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ ఎస్. శ్రీనివాసాచారి**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం,
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2021*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల వ్యావహారిక భాష 'తెలుగు'. ప్రజల దైనందిన వ్యవహారాల్లో తెలుగు భాషోపయోగం తప్పనిసరి. తెలంగాణలో నివసిస్తున్నవారందరూ తెలుగు భాషలో పట్టు సాధించాలి. రాష్ట్రంలోని విద్యార్థులు మన సంస్కృతి, సాహిత్యం, చరిత్ర, వైభవాల గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగా గలవారు కూడా నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును తప్పనిసరిగా నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం 2018 ఏప్రిల్ మాసంలో చట్టాన్ని రూపొందించింది. ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని సరళమైన తెలుగువాచకాలను రూపొందిస్తున్నది. 2020-21 విద్యా సంవత్సరం కోసం 9వ తరగతి తెలుగువాచకాన్ని 'వెన్నెల-4' పేరుతో రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ రూపొందించింది.

అర్థం చేసుకోవడం, ఆలోచించడం, వ్యక్తీకరించడం అనే ప్రధాన ఉద్దేశాలతో ఈ వాచక రూపకల్పన జరిగింది. తెలుగు మాతృభాషగాకాని విద్యార్థులు తెలుగులో చదువడం, రాయడం అనే ప్రాథమిక సామర్థ్యాలతోపాటు భాష గురించిన ప్రాథమిక అవగాహనతో తొమ్మిదవ తరగతిలోకి ప్రవేశిస్తారు. ఈ తరగతి పూర్తయ్యేసరికి పిల్లలు విన్నదాన్ని గురించి, చదివినదాన్ని గురించి ఆలోచించి ప్రతిస్పందిచడం, విశ్లేషించడం వంటి సామర్థ్యాలు వృద్ధిచెందాలి. వ్యవహారంలో ఉన్న మౌఖిక, లిఖిత భాషారూపాలను / ప్రక్రియలను అర్థంచేసుకొని సందర్భోచితంగా వినియోగించగలగాలి. తెలుగు సాహిత్యంపట్ల ఆసక్తిని పెంచుకొని, తెలుగు భాషాసౌందర్యాన్ని, శైలిని, కవులను, రచయితలను అభినందించగలగాలి. పఠనం ఒక అలవాటుగా మార్చుకొని ఉన్నత వ్యక్తిత్వాన్ని, ఉత్తమ వైఖరులను పెంపొందించుకోవాలి.

ఈ వాచకంలో మొత్తం 8 పాఠాలున్నాయి. వీటిని దానగుణం, సామాజిక స్పృహ, సమైక్యభావన, పర్యావరణం, స్ఫూర్తి, నైతిక విలువలు, తెలంగాణ సంస్కృతి, దర్శనీయస్థలం అనే ఇతివృత్తాల ఆధారంగా ఎంపిక చేసారు. ఇవి కథ, గేయం, సంభాషణ, వ్యాసం, పద్యం, ఆత్మకథ, వచనకవిత వంటి ప్రక్రియల్లో ఉన్నాయి. ప్రతిపాఠంలో విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసనాఫలితాల ఆధారంగా అభ్యాసాలున్నాయి.

తొమ్మిదో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం మొదట ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. తొమ్మిదో తరగతి పూర్తయ్యేసరికి తెలుగులో సొంతంగా, సందర్భోచితంగా ప్రశ్నలకు జవాబులను ఇవ్వగలగాలి. 4, 5 వాక్యాలతో కూడిన పేరాలను రాయగలగాలి. కథలను, గేయాలను ధారాళంగా చదువగలగాలి, అర్థం చేసుకోవాలి.

మాతృభాషను బోధించుటకన్నా పిల్లలకు ఇతర భాషను నేర్పడంలోనే ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 30-04-2021 — సంచాలకులు

స్థలం : హైదరాబాద్. — రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదువాలి.
- ఈ వాచకాన్ని 105 కాలాంశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు.
- సగటున ఒక్కొక్క పాఠానికి 12 కాలాంశాలు అవసరమవుతాయి.
- వీటిలో 'చదువండి – ఆలోచించండి, నేపథ్యం / ఉద్దేశం, కవిపరిచయం, విద్యార్థులకు సూచనల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాల'కు కలిపి రెండు కాలాంశాలను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయంపై చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 కాలాంశాల వరకు కేటాయించుకోవాలి.
- **'ఇవిచేయండి'**లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా 5 కాలాంశాలను వినియోగించాలి.
- పాఠం ప్రారంభంలో ఇచ్చిన **'బొమ్మను చూడండి – ఆలోచించి చెప్పండి'** / **'చదువండి – ఆలోచించి చెప్పండి'** అనే అంశాలు ఉన్ముఖీకరణకు సంబంధించినవి. వీటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- పాఠం ఉద్దేశం / నేపథ్యం, పాఠ్యభాగ వివరాలు, కవిపరిచయంలోని అంశాలను పిల్లలతో చదివించి చర్చించాలి.
- **'విద్యార్థులకు సూచనలు'**లోని అర్థ సంగ్రహణ కృత్యాలను వ్యక్తిగత కృత్యాలుగా నిర్వహించాలి. ఇందుకోసం తరగతి గదిలో తప్పనిసరిగా నిఘంటువులను అందుబాటులో ఉంచాలి.
- పాఠంలోని విషయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శన పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయాపాఠాల స్వభావాన్నిబట్టి ఉపయోగించాలి.
- పాఠం బోధించడమంటే విషయాన్ని వివరించడం మాత్రమే కాదు. దాంట్లోని విలువలను, కవి హృదయాన్ని, అంతరార్థాన్ని విద్యార్థులు అర్థం చేసుకొనేలా చూడాలి. ఇందుకోసం ఆలోచింపజేసే ప్రశ్నలు అడగాలి. పదబంధాలు, జాతీయాలు, ఆలోచనాత్మక, సందేశాత్మక వాక్యాలపట్ల చర్చద్వారా, ప్రశ్నించడం ద్వారా విద్యార్థులు అవగాహన పొందేలా చేయాలి. విద్యార్థుల అభిప్రాయాలను చెప్పించడం, సమకాలీన అంశాలతో అన్వయించడం, బహుకోణాల్లో విశ్లేషించడం వంటివి చేయాలి.
- **'ఇవిచేయండి'**లోని అభ్యాసాలు విద్యార్థుల భాషా సామర్థ్యాలను పెంపొందించడానికి ఉద్దేశించినవి. వీటిని విద్యార్థులే సొంతంగా చేసేలా చూడాలి.
- ఒక్కొక్క అభ్యాసానికి ఒక కాలాంశం చొప్పున కేటాయించారు. కాబట్టి ఆయా కాలాంశాలలో విద్యార్థులు వాటిని ఎలా రాయాలో అవగాహన కల్పించాలి. విద్యార్థులు రాసిన అంశాలను పరిశీలించి సరిదిద్దాలి.
- **విద్యార్థులు సొంతంగా రాయడాన్ని ప్రోత్సహించాలి. ఎట్టి పరిస్థితుల్లో గైడ్లు, స్టడీమెటీరియల్లు, ప్రశ్నల బ్యాంకులు వంటివి చూసి రాయడాన్ని పూర్తిగా నిరోధించాలి.** ఎందుకంటే పరీక్షలో పుస్తకంలోని ప్రశ్నలు ఉన్నవి ఉన్నట్లుగానే రావు. ఆలోచించి జవాబులు రాసే స్వభావం కలిగిన ప్రశ్నలు వస్తాయి. పాఠంలోని అభ్యాసాలను సొంతంగా రాయగల్గిన విద్యార్థులు మాత్రమే వీటికి సమాధానాలు రాయగలుగుతారు.
- **'అవగాహన – ప్రతిస్పందన'** అభ్యాసంలో ఇచ్చిన **'వినడం – మాట్లాడడం'** కోసం ఇచ్చిన ప్రశ్నలను పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. **'చదువడం – అర్థం చేసుకోవడాని'**కి ఉద్దేశించిన అభ్యాసాలను వ్యక్తిగత కృత్యంగా నిర్వహించాలి. పాఠం చదివి జవాబులు రాయాల్సిన ప్రశ్నలను ఇంటిపనిగా ఇవ్వాలి.
- **'వ్యక్తీకరణ – సృజనాత్మకత'** అభ్యాసంలోని ప్రశ్నలు స్వీయరచన, సృజనాత్మకత, ప్రశంస సామర్థ్యాలకు సంబంధించినవి. వీటిలో లఘుసమాధాన ప్రశ్నలను పాఠం బోధించేటప్పుడే ఇంటిపనిగా ఇవ్వాలి. వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు జవాబులు రాయడానికి పూర్తి తరగతి గదిలో చర్చ నిర్వహించాలి. ఆ తర్వాత వ్యక్తిగతంగా రాయించాలి. వాటిని చదివించాలి. విద్యార్థులు రాసిన సమాధానాలు విషయం, భావాలు, వాక్యాలు, పదాలు, అక్షరదోషాల పరంగా సరిచేయాలి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

- సృజనాత్మకతకు సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాయడానికి తగిన ఉదాహరణలిచ్చి అవగాహన కల్పించాలి. జట్లలో రాయమనాలి. వీటిని ప్రదర్శింపజేసి చర్చద్వారా సరిదిద్దాలి. ఆ తరవాత వీటిని ఇంటిపనిగా ఇచ్చి వ్యక్తిగతంగా రాయమనాలి.
- ప్రాజెక్టు పనులగురించి ముందుగా సూచనలివ్వాలి. రెండు, మూడు రోజుల సమయం ఇవ్వాలి. తరవాత విద్యార్థులు రాసిన వాటిని సరిదిద్ది ప్రదర్శింపజేయాలి.
- పాఠం పూర్తి కావడమంటే **'బొమ్మను చూడండి' / 'చదువండి - ఆలోచించి చెప్పండి'** అనే ఉన్ముఖీకరణ అంశంతో మొదలుకొని పాఠం చివర ఇచ్చిన సూక్తివరకు అన్ని అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి అవగాహన కల్పించడం. ఇందుకనుగుణంగా ఉపాధ్యాయులు తయారుకావాలి.
- ఇందుకోసం ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

1) తరగతి   2) సబ్జెక్టు   3) అవసరమైన కాలాంశాల సంఖ్య

4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

5) మాసాలవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు / సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు   7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

1) పాఠం పేరు   2) అవసరమైన కాలాంశాల సంఖ్య   3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

4) కాలాంశాల వారీగా విభజన

| కాలాంశం సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ   6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతికాలాంశంలో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి-

**I. ఉపోద్ఘాతం** : పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన, ఉద్దేశం, కవిపరిచయం లేదా పలకరింపు, పునశ్చరణ

**II. పాఠ్యాంశబోధన చర్చ - అవగాహన** : విద్యార్థుల బాహ్య పఠనం, ఉపాధ్యాయులు ఆదర్శ పఠనం, మౌనపఠనం, అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ - అవగాహన, సామర్థ్యాల సాధన.

**III.విద్యార్థుల అవగాహన - పరిశీలన;**   **IV. మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), మేగజైన్‌లు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా మాట్లాడడం, ప్రశ్నించే వాతావరణాన్ని కల్పించాలి.
- తరగతి గదిలో భాషావాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన నిఘంటువులు, కవుల జీవితచరిత్రలు, దృశ్యశ్రవణ సామగ్రి వంటివి సమకూర్చుకొని వినియోగించాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.
- విద్యార్థులు రాసిన సృజనాత్మక అంశాలను సంకలనం చేసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

SCERT TELANGANA

# వందేమాతరం

**– బంకించంద్ర ఛటర్జీ**

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

**– రవీంద్రనాథ్ ఠాగూర్**

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

**– పైడిమర్రి వేంకట సుబ్బారావు**

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
తెలుగు కో-ఆర్డినేటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ.

**గాజుల రవీందర్,** స్కూ.అ.,
జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్.

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప.,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
యు.పి.ఎస్.-అంగరాజుపల్లె, మంచిర్యాల.

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి.,
జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి,
వరంగల్ రూరల్.

**ఎస్. జ్యోతి,** టి.పి.,
జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్,
బాబానగర్, హైదరాబాద్.

**సనా ఫాతిమా,** టి.పి.,
యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల,
హైదరాబాద్.

**వురిమళ్ల సునంద,** స్కూ.అ.,
కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు,
బోనకల్, ఖమ్మం.

**డి. సురేఖ,** ఉపాధ్యాయిని,
ప్రా.పా., రామడుగు,
కరీంనగర్ జిల్లా.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా. వేముల,
మూసాపేట, మహబూబ్‌నగర్.

**కె.కె.వేంకటశర్మ,** టి.పి.,
జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం-1,
హైదరాబాద్.

**డా॥ వొజ్ఝల శరత్‌బాబు,** ఎస్.ఎ.,
ప్ర.ఉ.పా., రాజ్‌భవన్,
హైదరాబాద్.

**అవుసుల భానుప్రకాశ్,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా., లోనికలాన్,
మునిపల్లి మండలం, సంగారెడ్డి.

**కటుకోజ్వల మనోహరాచారి,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా., కోరుట్ల, జగిత్యాల జిల్లా.

**పల్లి మాధవి,** టి.పి.,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఎస్.జి.టి.,
ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ,
కడ్తాల్, రంగారెడ్డి.

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
ప్ర.ప్రా.పా., నేదర్‌బస్తీ, ముషీరాబాద్, హైదరాబాద్.

**కలకుంట్ల శ్రీలత,** ఉపాధ్యాయిని,
ప్రా.పా., ఆరేపల్లి, సుల్తానాబాద్ మండలం,
పెద్దపల్లి జిల్లా.

**ముఖచిత్రం, డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ఎస్. ప్రవీణ,** హైదరాబాద్.

SCERT TELANGANA

# విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు

## I. అవగాహన - ప్రతిస్పందన

దీంట్లో వినడం - మాట్లాడడం; ధారాళంగా చదివి, అర్థంచేసుకొని, వ్యక్తీకరించడం అనే సామర్థ్యాలుంటాయి. వీటిలో విద్యార్థులు కింది అంశాలను చేయగలగాలి.

- విన్న, చదివిన అంశాలను అర్థం చేసుకోవాలి. తమ అభిప్రాయాలను వ్యక్తపరచగలగాలి.
- తమ స్పందనలను చెప్పగలగాలి. కారణాలను వివరించగలగాలి.
- పద్య భావాలు, పాఠ్యభాగ సారాంశాలు, సొంతమాటల్లో చెప్పగలగాలి.
- భావాలకు తగిన పద్యపాదాలు, గేయపాదాలను గుర్తించగలగాలి. శీర్షిక సూచించగలగాలి.
- చదివిన అంశంలోని కీలకాంశాలను, కీలకపదాలను రాయగలగాలి.
- తారుమారైన పద్యపాదాలను, గేయ పంక్తులను సరిచేసి రాయగలగాలి.
- అపరిచిత గద్యం లేదా పద్యం లేదా కవితను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి. ప్రశ్నలు కూడా తయారుచేయగలగాలి.
- పాఠంలో చుక్కగుర్తున్న పద్యాలను చదివి, అర్థం చేసుకొని భావాలు రాయగలగాలి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

దీంట్లో స్వీయరచన, సృజనాత్మకత సామర్థ్యాలుంటాయి. వీటిలో విద్యార్థులు కిందివి చేయగలగాలి.

- 'గేయ' సారాంశాలు రాయగలగాలి.
- అభిప్రాయాలను రాయగలగాలి. కారణాలు వివరించగలగాలి.
- రచయిత అభిప్రాయాన్ని గ్రహించి వివరించగలగాలి.
- పోస్టరు తయారుచేయగలగాలి. గేయాన్ని పొడిగించగలగాలి. వ్యాసం, కథ, ఆహ్వానపత్రం, లేఖ, సంభాషణ, వంటివి రాయగలగాలి.

## III. భాషాంశాలు

ఇది పదజాలం, వ్యాకరణాంశాలకు సంబంధించినది. కింది తరగతుల్లో నేర్చుకున్నవాటితోపాటు విద్యార్థులు కిందివి చేయగలగాలి.

- పదాలకు అర్థాలు, పర్యాయ పదాలను రాయగలగాలి.
- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు రాయగలగాలి.
- ప్రకృతికి వికృతిపదాలు, వికృతికి ప్రకృతిపదాలు రాయగలగాలి.
- దైనందిన జీవితంలో సందర్భోచితంగా సరైన పదాలను వినియోగించగలగాలి.
- భాషాభాగాలు, విభక్తులు, క్రియలు, సమాపక, అసమాపక క్రియలు, కాలాలు వంటివి గుర్తించగలగాలి.
- సంధి పదాలను గుర్తించగలగాలి. వాటిని విడదీయడం, కలుపడం చేయగలగాలి.

SCERT TELANGANA

# విషయ సూచిక



| క్ర.సం. | పాఠం పేరు | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| 1 | ఏది గొప్పదానం? | దానగుణం | కథ | జూన్ | 2 |
| 2 | మనిషి మారాలి | సామాజిక స్పృహ | గేయం | జూలై | 10 |
| 3 | ఐకమత్యం<br>* తెలుగు సంవత్సరాలు | సమైక్యత<br>సంస్కృతి | సంభాషణ<br>కథ | ఆగష్టు | 17<br>27 |
| 4 | బతుకమ్మ పండుగ<br>* క్రిస్మస్ | తెలంగాణ సంస్కృతి<br>సంస్కృతి | గేయం<br>వ్యాసం | సెప్టెంబర్ | 28<br>38 |
| 5 | అలంపురం<br>* పారిపోయిన గిన్నెలు | తెలంగాణ దర్శనీయ స్థలం<br>సమయస్ఫూర్తి | వ్యాసం<br>కథ | అక్టోబర్ | 39<br>48 |
| 6 | మధుర వచనములు | నైతిక విలువలు | పద్యం | నవంబర్ | 49 |
| 7 | నా బాల్యం<br>* విద్యామార్గదర్శకులు | స్ఫూర్తి<br>స్ఫూర్తి | ఆత్మకథ<br>వ్యాసం | డిసెంబర్ | 58<br>66 |
| 8 | మోడు మొర<br>* సమయస్ఫూర్తి | పర్యావరణం<br>వికలాంగులపట్ల సున్నితత్వం | వచన కవిత<br>కథ | జనవరి | 67<br>75 |

పదాలు - అర్థాలు 77


SCERT TELANGANA

# 1 ఏది గొప్పదానం?

**కింది బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

1. పై బొమ్మలో మీకు ఎవరెవరు కనిపిస్తున్నారు?
2. వారు ఏమి చేస్తున్నారు?
3. మీరు ఎప్పుడైనా, ఎవరికైనా దానం చేసారా?

## పాఠం నేపథ్యం

కురువంశ రాజసింహాసనం కోసం కౌరవులకు మరియు పాండవులకు మధ్యన కురుక్షేత్రంలో యుద్ధం జరిగింది. ఎంతో మంది ఈ యుద్ధంలో మరణించారు. చివరకు పాండవులు విజయం సాధించారు. పాండవులు ఐదుగురు. అందులో పెద్దవాడు ధర్మరాజు, యుద్ధంలో జరిగిన హింసకు పరిహారంగా ధర్మరాజు ఒక యాగం చేసాడు. ఆ యాగంలో భాగంగా అనేక దానధర్మాలు చేసాడు.

దానం చేయాలనే గుణం ఉండాలే కానీ వారు గొప్పవారు, బీదవారు అనే తేడా ఉండదు. దానం ఎవరైనా చేయవచ్చు. తన దగ్గర ఏమీ లేకున్నా మంచి మనసుతో చేసే చిన్న దానం కూడా గొప్ప ఫలితాలను ఇస్తుంది అని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'కథ' అనే ప్రక్రియకు చెందినది. ఈ కథను మహాభారతం నుండి తీసుకున్నారు. రామాయణ, మహాభారతాలను ఇతిహాసాలు అంటారు. ద్వితీయ భాష విద్యార్థుల కోసం ఈ కథను వచన రూపంలో రాయడం జరిగింది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయుడు చెప్పే కథను వినండి. బొమ్మల ద్వారా తెలుసుకున్న విషయాలను కథతో పోల్చుకోండి.
- పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకోండి.

## I

కురుక్షేత్ర యుద్ధంలో ఎందరో మరణించారు. దానికి పరిహారంగా ధర్మరాజు ఒక యాగం చేసాడు. ఎంతో వైభవంగా దానాలు, ధర్మాలు చేసాడు. అందరూ ఆయన దానగుణాలను పొగడుతున్నారు. ఆ సమయంలో ఎక్కడి నుంచో ఒక ముంగిస వచ్చింది. దాని సగం శరీరం బంగారంతో మెరిసిపోతుంది. వాళ్ళ మాటలు విన్న ముంగిస పెద్దగా నవ్వింది. అది చూసి అక్కడున్నవారు నవ్వుకు కారణం అడిగారు.

ఒక పేద బ్రాహ్మణుడు చేసిన దానం ముందు ఈ దానధర్మాలు చాలా చిన్నవి అన్నది. వాళ్ళు ఆయన చేసిన దానం గురించి చెప్పమన్నారు. అది ఇలా చెప్పడం మొదలుపెట్టింది.

**ఆలోచించండి - చెప్పండి**

1. ధర్మరాజును అందరూ ఎందుకు పొగడుతున్నారు?

## II

ఒక ఊరిలో 'సక్తుప్రస్తుడు' అనే పేద బ్రాహ్మణుడు ఉండేవాడు. దొరికిన భిక్షతో కాలం గడిపేవాడు. భార్య, కొడుకు, కోడలు అతనికి ఎంతో సహకరించేవారు. ఒకసారి వీరికి కొన్ని రోజులపాటు భిక్ష దొరకలేదు. ఒకరోజు జొన్నపిండి భిక్షగా దొరికింది. దొరికిన కొంచెం పిండిని కుటుంబ సభ్యులు పంచుకున్నారు. ఇక తిందాం అని కూర్చోగానే ఒక వ్యక్తి ఆకలి అంటూ ఇంటి ముందు నిలబడ్డాడు.

సక్తుప్రస్తుడు అతనికి అతిథి మర్యాదలు చేసాడు. కూర్చోబెట్టి తన భాగానికి వచ్చిన జొన్నపిండిని ఆయనకు ఆహారంగా ఇచ్చాడు. కానీ అతని ఆకలి తీరలేదు. మిగిలిన కుటుంబ సభ్యులు ఒకరి తర్వాత ఒకరు తమవంతు ఆహారం

SCERT TELANGANA

అతనికి ఇచ్చారు. ఆ ఆహారం తిని అతడు “కడుపు నిండింది” అన్నాడు. అతడు సక్తుప్రస్తుని దానగుణాన్ని ఎంతో మెచ్చుకున్నాడు. ఇలా సక్తుప్రస్తుని గురించి చెప్పడం ముగించింది ముంగిస.

సక్తుప్రస్తుడు ఆ దానం చేసే సమయంలో కాళ్ళు కడిగిన నీరు తగిలిన సగం శరీరం బంగారంగా మారింది అన్నది. మిగతాభాగం బంగారంగా చేసుకోవాలని దానం జరిగే స్థలాలు తిరుగుతున్నాను అన్నది. ఎంతో ఆశతో వచ్చాను. కానీ ఇక్కడ కూడా తన కోరిక తీరలేదు అన్నది.

ఇదంతా విన్న ధర్మరాజు “నిజమే! ఆ పేదబ్రాహ్మణుడి దానగుణం ముందు నా దానగుణం సరిపోదు. ప్రేమతో, ఆర్తితో దానం చేయాలి కానీ, అహంకారంతో కాదు” అని ఆ ముంగిసకు నమస్కరించాడు.



### ఆలోచించండి - చెప్పండి

1. సక్తుప్రస్తుని దానగుణాన్ని అతిథి ఎందుకు మెచ్చుకున్నాడు?



# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**

1) కథలోని దానగుణం గురించి మీ సొంతమాటల్లో చెప్పండి.

2) మీరు చేసిన దానం గురించి చెప్పండి.

### ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం

**అ) కింది గద్యాన్ని చదవండి. ఖాళీలను పూరించండి.**

ఒక ఊరిలో సక్తుప్రస్తుడు అనే పేద బ్రాహ్మణుడు ఉండేవాడు. దొరికిన భిక్షతో కాలం గడిపేవాడు. భార్య, కొడుకు, కోడలు అతనికి ఎంతో సహకరించేవారు. ఒకసారి వీరికి కొన్ని రోజులపాటు భిక్ష దొరకలేదు. ఒకరోజు జొన్నపిండి భిక్షగా దొరికింది. దొరికిన కొంచెం పిండిని కుటుంబ సభ్యులు పంచుకున్నారు. ఇక తిందాం అని కూర్చోగానే ఒక వ్యక్తి ఆకలి అంటూ ఇంటిముందు నిలబడ్డాడు.

1) ఒక ఊరిలో ____________ అనే పేద బ్రాహ్మణుడు ఉండేవాడు.

2) సక్తుప్రస్తునికి భార్య, ____________, ____________ సహకరించేవారు.

3) వారికి కొన్ని రోజుల తరువాత ____________ భిక్షగా దొరికింది.

4) కుటుంబ సభ్యులు ____________ పంచుకున్నారు.

5) ఇంటి ముందు ____________ అంటూ ఒక వ్యక్తి నిలబడ్డాడు.

**ఆ) కింది గద్యాన్ని చదవండి. ఐదు ప్రశ్నలను తయారుచేయండి. (ఎవరు, ఏమిటి, ఎందుకు అన్న పదాలను ఉపయోగించండి.)**

సుదాముడు, శ్రీకృష్ణుడు చిన్ననాటి స్నేహితులు. వారిద్దరూ కలిసి చదువుకున్నారు. వారి గురువుగారు సాందీపుడు. సుదాముడి మనస్సు అద్దంలాగా నిర్మలమైనది. బుద్ధిమంతుడు. క్రమశిక్షణతో ఉండేవాడు. శాంత స్వభావం కలిగినవాడు. దరిద్రాన్ని అనుభవించేవాడు. కానీ తన దరిద్రాన్ని గురించి ఎన్నడూ దుఃఖపడలేదు. చిరునవ్వు అతని ముఖాన్ని ఎన్నడూ విడువలేదు. అన్ని విలువలు తెలిసిన యోగ్యుడికే డబ్బు విలువ మరియు సంతోషం విలువ తెలుస్తుంది. ఎన్ని కష్టాలు వచ్చినా సత్కర్మలు ఆచరించడం మానలేదు. అందువల్ల చివరికి అతనికి మోక్షం లభించింది.

1) ________________________

2) ________________________

SCERT TELANGANA

3) ______________________________

4) ______________________________

5) ______________________________

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

1) ముంగిస ఎక్కడికి వచ్చింది?

2) ముంగిస పెద్దగా నవ్వడానికి గల కారణాన్ని వివరించండి.

3) సక్తుప్రస్థుడు చేసిన అతిథి మర్యాద గురించి మీ మాటల్లో రాయండి.

4) దానధర్మాలు ఎన్ని రకాలుగా చేయవచ్చో రాయండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబును రాయండి.**

1) "నిజమే ఆ పేద బ్రాహ్మణుడి దానగుణం ముందు నా దానగుణం సరిపోదు" అని ధర్మరాజు ఎందుకు అన్నాడో వివరించండి.

### సృజనాత్మకత

1) మీకు తెలిసిన ఒక దాతను గురించి మీ మిత్రునికి లేఖ రాయండి.

## III. భాషాంశాలు

### పదజాలం

**అ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలను A/B/C లుగా గుర్తించండి.**

1) ఋషులు లోకకళ్యాణం కొరకు <u>యాగం</u> చేసేవారు. ( )

A) వ్యవసాయం B) వ్యాపారం C) యజ్ఞము

2) హర్ష వాళ్ళ ఇంటికి వచ్చిన అతిథులను చాలా <u>మర్యాదగా</u> చూస్తాడు. అందుకే అతడంటే అందరికీ ఇష్టం. ( )

A) కోపం B) అవమానం C) గౌరవం

SCERT TELANGANA

3) రాణి తన <u>అహంకారం</u>తో అందరికీ దూరమైంది. ( )

A) గర్వం B) పిసినారితనం C) కోపం

**ఆ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలను రాయండి.**

1) పరిహారం : ______________________

2) ఆర్తి : ______________________

**ఇ) వచనాలు**

ఒకటే ఉంది అని అర్థం వచ్చేవి **'ఏకవచనం'** లో ఉంటాయని,

ఒకటి కంటే ఎక్కువ ఉన్నాయని తెలుపడానికి **'బహువచనం'** లో ఉంటాయని మీకు తెలుసు! కింది పట్టిక చూడండి.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| కొడుకు | కొడుకులు |
| పుస్తకం | పుస్తకాలు |
| రంగు | రంగులు |

* ఇదే విధంగా, పాఠంలో ఉన్న ఏకవచన పదాలకు బహువచనాలు, బహువచన పదాలకు ఏకవచన పదాలను పట్టికలో రాయండి.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| 1) | |
| 2) | |
| 3) | |
| 4) | |
| 5) | |

**ఈ) కింద ఇచ్చిన పట్టికలోని అక్షరాలతో వీలైనన్ని పదాలను రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| పు | దా | న | గు | ణం |
| ముం | వ్వు | గ | ని | మ్మ |
| గి | తం | ర్యా | రు | అ |
| స | మ | స్య | నీ | తి |
| బ్రా | హ్మ | ణు | డు | థి |

SCERT TELANGANA

ఉదా: దానగుణం

1) ______________________ 6) ______________________

2) ______________________ 7) ______________________

3) ______________________ 8) ______________________

4) ______________________ 9) ______________________

5) ______________________ 10) ______________________

## వ్యాకరణాంశాలు

**పిల్లలూ! ఇవి మీకు తెలుసుకదా!**

* వ్యక్తుల, వస్తువుల, ప్రాంతాల పేర్లను తెలిపే పదాలను **'నామవాచకాలు'** అంటారు.

  ఉదా : నిరాలి, సహస్ర, హర్షవర్ధన్, కుర్చీ, బల్ల, జామ, అరటి, కరీంనగర్, నల్గొండ మొదలగునవి.

* నామవాచకాలకు బదులుగా వాడే పదాలను **'సర్వనామాలు'** అంటారు.

  ఉదా : ఆమె, అతడు, మీరు, నేను, అది, ఇది, అక్కడ, ఇక్కడ, మేము, మనము మొదలగునవి.

* పనిని తెలిపే పదాలను **'క్రియ'** అంటారు.

  ఉదా : పాట పాడింది, నాట్యం చేసింది, వంట చేసింది, సామాన్లు తెచ్చాడు మొదలగునవి.

* గుణాలను తెలిపే పదాలను **'విశేషణం'** అంటారు.

  ఉదా : రాజు మంచి అబ్బాయి.

  చింతకాయ పుల్లగా ఉంటుంది.

* లింగ, వచన, విభక్తులు లేని పదాలు **'అవ్యయాలు'**.

  ఆహా, ఓహో, అరెరె మొ॥ పదాలు అవ్యయాలు.

  ఉదా : ఆహా! నాగార్జునసాగర్ ఎంత అందంగా ఉన్నదో కదా!

**అ) కింది వాక్యాలను చదువండి. గీత గీసిన పదం ఏ భాషా భాగమో బ్రాకెట్లలో రాయండి.**

ఉదా : వైష్ణవి చక్కగా నాట్యం చేస్తుంది. (నామవాచకం)

1) అతడు వ్యవసాయం చేస్తాడు. ( )

2) ఆహా! వేయిస్తంభాల గుడి ఎంత అద్భుత కట్టడం. ( )

3) అమ్మ చేతి ముద్ద అమృతంతో సమానం. ( )

4) రాకేశ్ తోటలోని మామిడి పండ్లు తెచ్చాడు. ( )



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

## ప్రాజెక్టు పని

- ఏవైనా ఇతిహాస కథలను సేకరించి రాయండి. మీ తరగతి గదిలో ప్రదర్శించండి.

## మీకు తెలుసా?

భారతము 'ఇతిహాసము'. ఇతిహాసం అంటే జరిగిన కథ. భారతాన్ని సంస్కృతభాషలో వ్యాసుడు రచించాడు. దీన్ని తెలుగులోకి అనువదించిన వారు నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన. వీరిని 'కవిత్రయం' అంటారు.

భారతంలో 18 పర్వాలున్నాయి. ఇందులో మొదటి రెండున్నర పర్వాలను నన్నయ్య, 4 నుండి 18వ పర్వం వరకు తిక్కన, మూడవ పర్వంలో నన్నయ్య వదలిన భాగాన్ని ఎఱ్ఱన పూర్తిచేసారు. చిత్రమేమిటంటే వీళ్ళు ఒకే కాలంలో, ఒకే ప్రాంతంలో ఉన్నవాళ్ళు కాదు. నన్నయ్యకు 'వాగనుశాసనుడు' అని, తిక్కనకు 'కవిబ్రహ్మ', 'ఉభయ కవిమిత్రుడు' అని, ఎఱ్ఱనకు 'శంభుదాసుడు', 'ప్రబంధ పరమేశ్వరుడు' అని బిరుదులున్నాయి. వీరి భారత పద్యరచన తరువాతి కవులకు మార్గదర్శకంగా నిలిచింది.

SCERT TELANGANA

### సూక్తి


"తన ఆకలిని ఓర్చుకొనే
తపోధనుడి శక్తికన్నా,
ఇతరుల ఆకలి తీర్చే
దానశీలి శక్తి మిన్న!"

– మహాభారతం

# 2 మనిషి మారాలి

- పాలడుగు నాగయ్య

కింది బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులను చెప్పండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. మొదటి చిత్రంలో మీ దృష్టికి వచ్చిన అంశాలేమిటి?
2. రెండవ చిత్రంలో ఏమి గమనించారు?
3. మీరు ఎటువంటి దృశ్యాన్ని ఇష్టపడుతారు? ఎందుకు?
4. మీరు గ్రహించిన తేడాలను తెలుపండి.

## పాఠం ఉద్దేశం

మనిషి మనిషిగా బతకాలి. మనిషిలో ద్వేషం, అసూయ, మూర్ఖత్వం వంటి చెడుగుణాలు ప్రవేశించకుండా చూసుకోవాలి. మంచి గుణాలను అలవరుచుకోవాలని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'గేయ' ప్రక్రియకు చెందినది. గేయం పాడుకోవడానికి అనువైనది. ఈ పాఠం పాలడుగు నాగయ్యగారు రచించిన డా॥ అంబేద్కర్ అను బుఱ్ఱకథ నుండి గ్రహించబడినది.

## కవి పరిచయం



**19-07-1947**
**10-04-1982**

పాలడుగు నాగయ్య పూర్వ నల్లగొండ జిల్లా, ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని కుడకుడ గ్రామానికి చెందినవాడు. ఈయన కవియేకాక సంగీతంలో పరిణతి చెందిన కళాకారుడు. దేశభక్తిగేయాలు, జాతీయగేయాలు, పాలడుగు పదాలతో పాటు శ్రీ సీతారామకళ్యాణం, డా॥ అంబేద్కర్, శ్రీ డి. సంజీవయ్య (బుఱ్ఱకథలు) పల్లె జనపదాలు మొదలగు రచనలు రచించాడు. మరెన్నో అముద్రితాలు ఉన్నాయి.

వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైనప్పటికీ, ఆలిండియా రేడియో ఆర్టిస్టుగా మంచి పేరు సంపాదించాడు. దర్శకత్వం, బుఱ్ఱకథ, జానపద, నాటక, నాటికలలో ప్రతిభకనబరిచినాడు. ఎన్నో బహుమతులను పొందాడు.

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ పాడే గేయాన్ని వినండి. మీరూ పాడండి.
- మీ టీచర్ చెప్పే పాఠం సారాంశాన్ని వినండి. బొమ్మ ద్వారా తెలుసుకొన్న విషయాలను సారాంశంతో పోల్చుకోండి.
- గేయాన్ని చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకోండి.

## I

మనిషి మారాలి మనిషి మనస్సు మారాలి
మనిషిలోని ద్వేషాగ్ని మాసిపోవాలి

మమత పండాలి మనిషి మనస్సు నిండాలి
మనిషిలోని మదమాగ్ని మాపివేయాలి

శక్తి పొంగాలి మనిషి యుక్తి నిండాలి
మనిషిలోని అసూయ మాసిపోవాలి

**ఆలోచించండి - చెప్పండి**

1. మనిషిలోని మదమును ఎలా ఆపవచ్చు?



## II

మాటవదలాలి మనిషి బాటగూర్చాలి
మనిషిలోని మూర్ఖత్వము రూపుమాపాలి

చేతచేయాలి మనిషి రాత రాయాలి
మనిషిలోని కోరికలను మాయము చేయాలి

ప్రేమ పొంగాలి మనిషి ప్రియము నింపాలి
మనిషిలోని పాపాగ్నుల మటుమాయము చేయాలి

**ఆలోచించండి - చెప్పండి**

1. చేత, రాత మధ్య సంబంధం ఏమిటి?



SCERT TELANGANA

## సారాంశం

- మనిషి మారాలి. తనలోని పగనుచంపుకొని మనసు మార్చుకొని మనిషిలాగా మారాలి.
- తనలో ప్రేమతత్వాన్ని పెంచుకొని అహంకారాన్ని (అణుచుకొని) చంపుకొని మనిషిలాగా మారాలి.
- మనిషి తనలోని అసూయను చంపుకొని, ఆలోచనను పెంచుకొని శక్తివంతుడై ఎదగాలి.
- మనిషి తన మూర్ఖత్వాన్ని వదిలి, తెలివైన మాటలతో మంచిబాట వేసుకొని జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలి.
- మనిషి తనలోని దురాశను వదిలి, మంచి పనులతో భవిష్యత్తును మార్చుకోవాలి.
- మనిషిలో చెడుపనుల ద్వారా కలిగే వివిధ బాధలను పోగొట్టుకోవాలంటే ఇతరులపట్ల ప్రేమభావనను పెంపొందించుకొని, అందరిలో ఆనందం నింపాలి.

# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**

1) మనిషి కాలానుగుణంగా ఎందుకు మారాలి?

2) మనిషిలో మార్పు ఎందుకు రావాలి?

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది వాక్యాలను పాఠం ఆధారంగా వరుసక్రమంలో సరిచేసి రాయండి.**

ప్రేమ పొంగాలి మనిషి ప్రియము నింపాలి.

మనిషిలోని అసూయ మాసిపోవాలి.

మనిషిలోని ద్వేషాగ్ని మాసిపోవాలి.

మనిషిలోని మదమాగ్ని మాసిపోవాలి.

SCERT TELANGANA

**అ) కింది అపరిచిత గద్యాన్ని చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించండి.**

హెలెన్ హృదయం కరుణరస పూరితమయినది. దీనులను, దుఃఖితులను తలుచుకొంటేనే ఆమె మనసు కరిగిపోయేది. ప్రకృతిలోని ప్రతి అణువూ ఆమెను పరవశింపజేసేది. మామూలు మనుషులకు కళ్ళు రెండేకాని ఆమె శరీరమంతటా స్పర్శరూప నేత్రాలున్నాయి. ప్రతి స్పర్శకూ ఆమె మనసారా అనుభూతి పొంది, తన భావాల్ని అనర్గళంగా ప్రకటించేది. తనలాంటి వాళ్ళ జీవితాల్లో వెలుగులు నింపేందుకే జీవితాన్ని అంకితం చేసిన ఉన్నత వ్యక్తిత్వం హెలెన్‌కెలర్‌ది. ప్రపంచమంతా తిరిగి 'ప్రత్యేకావసరాలున్న' పిల్లలను కలిసి, వాళ్ళలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండు, అమెరికా, ఆఫ్రికా దేశాలతోపాటు భారతదేశాన్ని కూడా సందర్శించింది. ఆమె జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శప్రాయమైనాయి.

1) హెలెన్ ఎటువంటిది? ( )

A) మనసుకరిగేది B) హృదయం కరుణతో నిండింది C) ఈ రెండూ కలది

2) హెలెన్‌ను పరవశింపచేసేది ఏది? ( )

A) మనసు B) ప్రకృతి C) హృదయం

3) ఎవరి జీవితాల్లో ఆమె ఆత్మవిశ్వాసాన్ని నింపింది? ( )

A) ప్రత్యేక అవసరాలున్న పిల్లల్లో

B) మామూలు మనుషుల్లో

C) అన్నీ బాగున్న వారిలో

4) హెలెన్ ఎన్ని దేశాలను పర్యటించింది? ( )

A) నాలుగు B) ఐదు C) మూడు

5) హెలెన్‌లోని ప్రత్యేకత ఏమిటి? ( )

A) కఠినంగా ఉండడం B) స్పందించకపోవడం C) శరీరమంతా స్పర్శరూప నేత్రాలుండడం

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

1) మానసిక ప్రశాంతత కోసం ఏమి చేయాలి?

2) మీరు ఎలా మారాలనుకుంటున్నారు?

3) సమాజం ఎలా ఉండాలనుకుంటున్నారు?

4) పాలడుగు నాగయ్య గురించి రాయండి.

SCERT TELANGANA

ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబును రాయండి.

1) మనిషి మారాలి గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

### సృజనాత్మకత

1) మీకు నచ్చిన లేదా మీకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి గురించి మిత్రునికి లేఖ రాయండి.

## III. భాషాంశాలు

### పదజాలం

అ) గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.

1) తనలోని ద్వేషం విడిస్తే మనిషి కీర్తి పొందుతాడు. ( )

A) న్యాయం B) నీతి C) పగ D) ప్రేమ

2) అగ్ని తన దగ్గరికి వచ్చిన పదార్థాన్ని కాల్చివేస్తుంది. ( )

A) నింగి B) నీరు C) నిప్పు D) అప్పు

3) ఇతరులను గెలవాలనే కాంక్ష దుఃఖానికి మూలం అవుతుంది. ( )

A) నష్టం B) కోరిక C) క్లేశం D) కలహం

ఆ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలను రాయండి.

1) అసూయ : ______________________

2) మాయం : ______________________

### వ్యాకరణాంశాలు

భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది వాక్యాలను చదవండి. గీతగీసిన అక్షరాలను, పదాలను గమనించండి.

1) అడవిలో జంతువులు ఉన్నాయి.

2) రాముడు దశరథుని కుమారుడు.

3) రాజు కొరకు మీరు ఎవరూ రావద్దు.

4) పెళ్ళి విషయం జలజకు తెలియదు.

SCERT TELANGANA

పై వాక్యాలలో గీతగీసిన అక్షరాలను, పదాలను (లో, ని, కొరకు, కు) గమనించారు కదా! ఇవి లేకపోతే వాక్యాలు సంపూర్ణ అర్థాన్ని ఇవ్వడం లేదుకదా! ఇవి వాక్యంలో పదాల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తున్నాయి. ఇలాంటి అక్షరాలను, పదాలను **'విభక్తి ప్రత్యయాలు'** అంటారు.

**ఆ) కింది వాక్యాలను చదువండి. విభక్తి ప్రత్యయాలను గుర్తించి గీతగీయండి. రాయండి.**

1) ఇవి బంగారంతో చేసిన నగలు.

2) రాజు నిన్న బడికి రాలేదు.

3) అనిత పుస్తకంలో బొమ్మలు బాగున్నాయి.

4) హరి కంటే గోపి పెద్దవాడు.

**ఇ) కింది విభక్తి ప్రత్యయాలను ఖాళీలలో పూరించండి.**

( ని, కి, కు, వలన, కొరకు, లో, తో ...... )

1) రాముడు రావణుడి ________ చంపాడు.

2) నాన్న నా ________ రెండు పెన్నులు తెచ్చాడు.

3) గ్లాసు ________ పాలు ఉన్నాయి.

4) రాణి, రమ్య ________ ఆడుకుంటున్నది.

5) కిటకీ ________ వేసిన కర్టెను అందంగా ఉంది.

**ప్రాజెక్టు పని**

- నీతిని బోధించే కొన్ని గేయాలను సేకరించి నివేదిక రాయండి.




ఇతరులవల్ల మనకు
ఏ విషయంలో బాధ కలుగుతుందో,
ఆ పనులను మనం ఇతరులపట్ల
చేయకపోవడమే
ఉత్తమమైన ధర్మం.

– మహాభారతం

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 3 ఐకమత్యం

కింది బొమ్మను చూడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. బొమ్మలో వ్యక్తులు ఏం చేస్తున్నారు?
2. రథాన్ని అంతమంది ఎందుకు లాగుతున్నారు?
3. ఒక్కడే లాగితే ఏమవుతుంది?
4. ఏదైనా పని ఒక్కరితో కానప్పుడు ఏం చేయాలి?

## పాఠం ఉద్దేశం

ఏదైనా అనుకోని ఆపద ఎదురైనప్పుడు సమయస్ఫూర్తితో ఆలోచించి బయటపడాలి. ఈ విషయంలో అందరు ఒక్కటై ప్రయత్నిస్తే ఎంతటి పనైనా పూర్తిచేయవచ్చు. ఒక్కరితో కానిపని పదిమంది కలిస్తే పూర్తవుతుందని, ఐకమత్యమే మహాబలమని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'సంభాషణ' అనే ప్రక్రియకు చెందినది. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తుల మధ్య జరిగే మాటల కొనసాగింపు సంభాషణ. సంభాషణలు మన కళ్లముందు పాత్రలు మాట్లాడినట్లు అనుభూతిని కలిగిస్తాయి.

ఈ పాఠం చిన్నయసూరి మిత్రలాభం కథకు సంభాషణ రూపం.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. విషయాన్ని ఊహించండి.
- పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీతలు గీయండి.
- అర్థంకాని విషయాల గురించి మీ మిత్రులతో చర్చించండి.
- పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు అర్థాలు' పట్టికను చూసి తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.

## I

*(పావురాల రాజు చిత్రగ్రీవుడు తన మిత్రులైన పావురాల గుంపుతో అరణ్య మార్గాన ఎగురుతున్నాడు)*

**చిత్రగ్రీవుడు** : మిత్రులారా! జాగ్రత్తగా ఎగరండి. ఇది ప్రమాదకరమైన అడవి. ఈ వనం దాటేవరకు ఎక్కడా వాలకూడదు.

**పావురాలు** : కావచ్చు కపోతరాజా! కానీ అక్కడ చూడు... నేలపైన లెక్కలేనన్ని నూకలు కనిపిస్తున్నాయి. వాటిని తినకుండా వదిలిపోదామా?

**చిత్రగ్రీవుడు** : వద్దొద్దు. ఇక్కడ మీరు ఏ గింజలకూ ఆశపడవద్దు.

**పావురాలు** : అదేమిటి? కంటికింపుగా ఆహారం కనిపిస్తుంటే వదిలేసి వెళ్ళడం ఏం తెలివి?

**చిత్రగ్రీవుడు** : మిత్రులారా... ఆలోచించండి. ఇది కాకులు దూరని కారడవి. ఇంత దట్టమైన అరణ్యంలో నూకలు ఎట్లా వచ్చాయంటారు? కచ్చితంగా ఇందులో ఏదో మోసం ఉంది కనుక ఎవరూ ఆ గింజల కొరకు ఆశపడకండి.

**పావురాలు** : కపోతరాజా! నీ నీడను చూసుకొని నువ్వే భయపడుతున్నట్లుగా ఉంది. మనం వెళ్తున్న మార్గంలో నూకలు కనిపించాయి. అవి ఎట్లా వస్తేనేమి? నోటిదాకా వచ్చిన కూడును కాదనుకోవడం మూర్ఖత్వమే అవుతుంది. నువ్వు ఒప్పుకున్నా ఒప్పుకోకున్నా మేమంతా ఆ గింజలను ఆరగించడానికే నిర్ణయించాం.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



**చిత్రగ్రీవుడు** : మీ నాయకుడుగా చెప్పదల్చుకున్నది చెప్పాను. ఆపైన మీ ఇష్టం. మిత్రులారా... ఏం జరిగినా ఐకమత్యం చెడకుండా మసలుదాం. పదండి.

*(చిత్రగ్రీవుడితో సహా పావురాలన్నీ నూకలున్నచోట వాలుతాయి. ఆ నూకలపై వేటగాడు పరిచిన వలలో చిక్కుకొంటాయి.)*

**పావురాలు** : అయ్యో! ఏమిటిది? మన కాళ్ళకేదో బంధం వేసినట్లుగా అయిందే!

**చిత్రగ్రీవుడు** : చెప్పానుగా... ఇక్కడేదో ప్రమాదం పొంచిఉందని. అనుకున్నట్లే అయింది. మనం ఎవరో వేటగాడు పన్నిన ఉచ్చులో ఇరుక్కున్నాం.

**పావురాలు** : అయ్యో... ఇప్పుడెట్లా? కపోతరాజా! ఎరక్కపోయి ఇరుక్కున్నామే! నువ్వు చెప్పిన మాట అక్షరాలా నిజమైంది. ఈ ఆపద నుండి గట్టెక్కడమెలా?

**చిత్రగ్రీవుడు** : ఇంక చేసేదేముంది? ఆ వేటగాడెవడో... అతని ఆకలికి బలికావడమే!

**పావురాలు** : కపోతరాజా! నువ్వు మా నాయకుడివి. ధైర్యశాలివి, తెలివిపరుడివి. నువ్వే ఇంత బేలగా మాట్లాడితే మాకింక దిక్కెవరు?


**చిత్రగ్రీవుడు** : చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం ప్రయోజనం మిత్రులారా? ముందే చెప్పినా నా మాటల్ని పెడచెవిన పెట్టారు కదా! దాని ఫలితం ఇది. అనుభవించక తప్పదు.

**పావురాలు** : అలా అనకు కపోతరాజా! మాకు భయము, బాధా రెండూ కలుగుతున్నాయి. తెలివైన నాయకుడి మాట వినకపోవడంవల్ల ఎలాంటి అనర్థాలు జరుగుతాయో తెలుసుకున్నాం. ఏమైనా ఇప్పుడు మమ్మల్ని రక్షించాల్సిన బాధ్యత నీదే!


**చిత్రగ్రీవుడు** : ఇప్పటికైనా వాస్తవం గ్రహించారు. సంతోషం. కానీ ఈ ఆపదనుండి గట్టెక్కడం ఎలా? (ఆలోచిస్తూ ఉండిపోయాడు.)

### ఆలోచించండి - చెప్పండి

1. అడవిలోకి నూకలు ఎట్లా వచ్చుంటాయి?
2. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడమంటే ఏమర్థమైంది?



SCERT TELANGANA



## II

**పావురాలు** : అదుగో కపోతరాజా! ఆ వేటగాడు ఇటే వస్తున్నాడు. త్వరగా మనం ఈ ఆపద నుండి గట్టెక్కే ఆలోచన చేయి. జీవితాంతం నీ మాటకు కట్టుబడి మసలుకుంటాం.

**చిత్రగ్రీవుడు** : (ఆలోచించి) మిత్రులారా చింతించకండి. బాగా ఆలోచిస్తే నాకో ఉపాయం తట్టింది.

**పావురాలు** : ఉపాయమా... చెప్పు చిత్రగ్రీవా! త్వరగా చెప్పు, వేటగాడు సమీపిస్తున్నాడు.

**చిత్రగ్రీవుడు** : అయితే వినండి. మనమంతా ఒకేసారి గుప్పించి పైకి ఎగురుదాం. మనతోపాటు వలను కూడా ఎగరేసుకుపోదాం.

**పావురాలు** : అమ్మో! అది సాధ్యమయ్యే పనేనా? ఇంకేదైనా ఆలోచించు.

**చిత్రగ్రీవుడు** : ఇప్పుడు ఆలోచించడానికి ఇంతకన్నా మరో మార్గంలేదు. తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు. ఐకమత్యమే మహాబలం. గడ్డిపరకలన్నీ కలిస్తే ఏకంగా ఏనుగునే బంధించగలుగుతాయి. మనం ఇంతమందిమి ఒక్కసారిగా గుప్పించి ఎగిరితే వలను అవలీలగా లేపుకుపోవచ్చు.

**పావురాలు** : అదిసరే కానీ.... ఆ తర్వాత ఈ వలను ఎట్లా వదిలించుకొనేది?

**చిత్రగ్రీవుడు** : దానికీ ఆలోచన చేశాను. ఇక్కడికి సమీపంలోని గండకీ తీరంలో నా మిత్రుడు హిరణ్యకుడు అనే ఎలుక ఉన్నది. వెళ్ళి అతని ముందు వాలుదాం. అతడు ఎట్లాగైనా మనల్ని ఈ బంధాల నుండి విముక్తులను చేస్తాడు.



SCERT TELANGANA

**పావురాలు** : అయితే పదండి. ఆ వేటగాడికి చిక్కకుండా అందరం ఒక్కసారిగా పైకి ఎగురుదాం.

*(పావురాలన్నీ గుంపుగా ఎగిరి వలతో సహా హిరణ్యకుని కలుగు ముందు వాలుతాయి.)*

**చిత్రగ్రీవుడు** : మిత్రమా... హిరణ్యకా! ఒకసారి కలుగు నుండి బయటకు రా!

**హిరణ్యకుడు** : (బయటకొచ్చి) ఆహా! మిత్రమా! చిత్రగ్రీవా! ఎంతకాలమైంది నిన్నుచూసి. అయినా... ఏమిటీ నీకీ దుస్థితి?

**చిత్రగ్రీవుడు** : అవన్నీ తర్వాత చెబుతాగాని... ముందు నా అనుచరులను వల నుండి విడిపించు.

**హిరణ్యకుడు** : మిత్రమా! నా పళ్ళు చాలా సున్నితమైనవి. ఇంత మందిని విడిపించలేనేమో! ముందు నీ వలతాళ్ళు కొరికి నిన్ను విడిపిస్తాను. తర్వాత సాధ్యమైనంతవరకు వలను కొరికి మిగతావారిని రక్షించే ప్రయత్నం చేస్తాను.


**చిత్రగ్రీవుడు** : లేదు హిరణ్యకా! నా అనుచరులంతా నన్ను నమ్ముకొని వచ్చినవారు. నా స్వలాభం కంటే ముందు నా అనుచరుల క్షేమమే ముఖ్యం నాకు. కనుక ముందుగా వాళ్ళందరినీ విడిపించాకే నా విముక్తిని ఆలోచించు.

**హిరణ్యకుడు** : మిత్రమా! నీలాంటి నాయకుడిని కలిగిన ఈ పక్షులు, నీలాంటి మిత్రుడిని పొందిన నేనూ ధన్యులం. నీ కోసం కష్టమైనా సరే అందర్నీ విడిపిస్తాను.

**ఆలోచించండి - చెప్పండి**

1. గడ్డిపరకలన్నీ కలిసి ఏనుగును ఎట్లా బంధించగలుగుతాయి?
2. మనకు ఎలుకవల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలు ఏముంటాయో చెప్పండి.

**(ఎలుక వలను కొరికి అందరినీ బంధ విముక్తుల్ని చేస్తుంది)**



SCERT TELANGANA

# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**

1) కలిసిమెలిసి ఉంటే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో చెప్పండి.

2) ఈ పాఠంలోని విషయాన్ని సొంతమాటల్లో చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం చదువండి. కింది సామెతల్ని ఎవరు ఎవరితో అన్నారో గుర్తించి రాయండి.**

1) కాకులు దూరని కారడవి

2) కాళ్ళకేదో బంధం వేసినట్లు

3) ఎరక్కపోయి ఇరుక్కున్నాం

4) చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే

5) ఐకమత్యమే మహాబలం

| | |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

**ఆ) కింది పరిచిత భాగాన్ని చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు తప్పొప్పులను (✗, ✓) గుర్తించండి.**

చిత్రగ్రీవుడు : అవన్నీ తర్వాత చెబుతాగాని... ముందు నా అనుచరులను వల నుండి విడిపించు.

హిరణ్యకుడు : మిత్రమా! నా పళ్ళు చాలా సున్నితమైనవి. ఇంత మందిని విడిపించలేనేమో! ముందు నీ వల తాళ్ళు కొరికి నిన్ను విడిపిస్తాను. తర్వాత సాధ్యమైనంత వరకు వలను కొరికి మిగతావారిని రక్షించే ప్రయత్నం చేస్తాను.

చిత్రగ్రీవుడు : లేదు హిరణ్యకా! నా అనుచరులంతా నన్ను నమ్ముకొని వచ్చినవారు. నా స్వలాభం కంటే ముందు నా అనుచరుల క్షేమమే ముఖ్యం నాకు. కనుక ముందుగా వాళ్ళందరినీ విడిపించాకే నా విముక్తిని ఆలోచించు.

హిరణ్యకుడు : మిత్రమా! నీలాంటి నాయకుని కలిగిన ఈ పక్షులు, నీలాంటి మిత్రుని పొందిన నేనూ ధన్యులం. నీ కోసం కష్టమైనా సరే అందర్నీ విడిపిస్తాను.

SCERT TELANGANA

1) చిత్రగ్రీవుడు ముందు వల నుండి పావురాలను విడిపించాడు. ( )

2) హిరణ్యకుడు చిత్రగ్రీవుని స్నేహితుడు. ( )

3) హిరణ్యకుడు ముందుగా చిత్రగ్రీవుని వల తాళ్ళు కొరికాడు. ( )

4) అందర్నీ విడిపించాకే తనను విడిపించమని కోరాడు చిత్రగ్రీవుడు. ( )

5) 'నీలాంటి మిత్రున్ని పొందిన నేను ధన్యుడను' అని చిత్రగ్రీవుడు అన్నాడు. ( )

**ఇ) కింది సంభాషణను చదువండి. ఇచ్చిన ఖాళీలను సరైన జవాబుతో పూరించండి.**

**పులి** : ఓ బాటసారీ! ఎక్కడికయ్యా.... వెళ్ళేది? ఇదిగో... ఇట్లారా... నా చేతికున్న బంగారు కడియం తీసుకో.

**బాటసారి** : ఏదీ... బంగారు కడియమా? బాగానే ఉంది. కానీ నువ్వు పులివి కదా! నన్ను చంపి తింటే...?

**పులి** : ఎందుకయ్యా భయపడతావ్? నేనిప్పుడు దీక్ష తీసుకొని సాధుజంతువునైపోయాను. ఎవర్నీ చంపడంలేదు.

**బాటసారి** : పుట్టుకతో నువ్వు క్రూరజంతువు. నన్ను చంపి తినాలని చూస్తున్నావు.

**పులి** : నేను ముసలిదాన్నైపోయాను. నాకు పండ్లు ఊడిపోయాయి. నిన్ను చంపలేను, తినలేను. రా నాయనా!

**బాటసారి** : అయినా సరే! ఎట్లా నమ్మేది నిన్ను?

**పులి** : నమ్మితే బంగారు కడియం లభిస్తుంది. నమ్మినవారిని మోసగించడం తెలియని దానిని. వచ్చి కడియం తీసుకో.

**బాటసారి** : నువ్వు మంచి పులిలా ఉన్నావు. ఇదుగో... వస్తున్నా.

1) ______________________ దగ్గర ఉన్నది.

2) నేను చంపలేను, తినలేనని పులి అనడానికి కారణం ______________________

3) పులి పుట్టుకతోనే ______________________

4) పులి సాధుజంతువుగా మారడానికి కారణం ______________________

5) పులిని నమ్మడంవల్ల బాటసారికి కలిగే ప్రయోజనం ______________________

SCERT TELANGANA

# II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

## స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

1) అడవిలో కనిపించిన నూకలకు ఎందుకు ఆశపడకూడదని చిత్రగ్రీవుడు అన్నాడు?

2) పావురాలు వలను ఎట్లా ఎగరేసుకు పోగలిగాయి?

3) చిత్రగ్రీవునికి హిరణ్యకుడనే మిత్రుడు లేకుంటే ఏం జరిగి ఉండేది?

4) ఐకమత్యమే మహాబలం అంటే ఏమర్థమైంది?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబును రాయండి.**

1) చిత్రగ్రీవుడు మంచినాయకుడుగా, మిత్రుడుగా పావురాలను ఆపద నుండి ఎట్లా రక్షించగలిగాడో రాయండి.

## సృజనాత్మకత

**అ) కింది కథను చదువండి.**

### ఆవు - పులి

అడవిలో దారితప్పిన ఆవు పులి కంటపడింది. తన పంట పండిందని భావించిన పులి ఆవును చంపి తినడానికి సిద్ధమైంది. ఇంతలో ఆవు ఏడుస్తూ... "అయ్యా! పులిరాజా! నాకు నెలకూడా నిండని చిన్న లేగదూడ ఉన్నది. నువ్వు కరుణించి వదిలిపెడితే ఇంటికివెళ్ళి నా దూడకు పాలిచ్చి వస్తాను. అప్పుడు నన్ను హాయిగా ఆరగించవచ్చు" అంది. దానికి పులి "నిన్ను నమ్మి వదిలిపెడితే నువ్వు తిరిగి వస్తావన్న నమ్మకమేంటి? "నేను దొరికిన ఆహారాన్ని వదులుకోదలుచుకోలేదు" అని ఆవును చంపడానికే సిద్ధపడింది. ఆవు తాను లేగదూడకు పాలిచ్చి తప్పక తిరిగివస్తానని ప్రమాణం చేసింది. పులి నమ్మి వదిలిపెట్టింది. అప్పుడు ఆవు పరుగున వెళ్ళి తన లేగదూడకు కడుపారా పాలిచ్చి, తాను పులికి ఆహారంగా వెళ్తున్నానని, ఎలా మసలుకోవాలో తగు బుద్ధులు చెప్పి, దాన్ని తోటి గోవులకు అప్పగించి తిరిగి పులివద్దకు చేరుకుంది. పులి ఆశ్చర్యపోయి, మాటతప్పకుండా తిరిగివచ్చిన గోవును ఎంతో మెచ్చుకుంది. నీలాంటి సత్యసంధురాలిని చంపలేనని, తిరిగి వెళ్ళి నీ లేగదూడతో కలిసి బ్రతుకుమని వదిలిపెట్టింది. ఆవు పులికి మొక్కి, తన దూడవద్దకు పరుగున వెళ్ళి దానితో హాయిగా జీవించింది.

1) ఈ కథలోని పాత్రల ఆధారంగా సంభాషణ రాయండి.

SCERT TELANGANA

# III. భాషాంశాలు

## పదజాలం

**అ) కింది పదాలను సొంతవాక్యాల్లో ప్రయోగించి రాయండి.**

1) ఆరగించు : ______________________

2) ప్రమాదం : ______________________

**ఆ) గీతగీసిన పదాలకు సరైన అర్థాలను రాయండి.**

1) కంటికి <u>ఇంపు</u>గా ఉన్న వస్తువునే కొంటాం. ______________________

2) ప్రజలు <u>ఐకమత్యం</u>గా ఉంటే దేశం విచ్ఛిన్నం కాదు. ______________________

3) అడవి జంతువుల్ని <u>ఉచ్చు</u> వేసి పట్టుకుంటారు. ______________________

4) పరాయి పాలన నుండి <u>విముక్తి</u>ని కోరుకుంటాం. ______________________

5) అనుకున్నది సాధించిన వ్యక్తి <u>ధన్యుడు.</u> ______________________

## వ్యాకరణాంశాలు

**అ) కింది వాక్యాలను చదువండి. క్రియా పదాలు ఏ కాలాల్లో ఉన్నాయో వేరుచేసి పట్టికలో రాయండి.**

1) రమ పాట పాడింది.

2) రాజేశ్ క్రికెట్ ఆడుతున్నాడు.

3) సుమ రేపు అమెరికా వెళుతుంది.

4) మా ఊళ్లో రామాలయం కట్టారు.

5) పాప పాలకోసం ఏడుస్తున్నది.

6) వచ్చే సంవత్సరం మా అన్నయ్య పెళ్ళి జరుగుతుంది.

| జరిగిన పని | జరుగుతున్న పని | జరగబోయే పని |
|---|---|---|
| | | |
| | | |
| | | |

SCERT TELANGANA

క్రియా పదాల్ని వేర్వేరుగా రాశారు కదా! ఇప్పుడు వాటిలోని తేడాని గమనిద్దాం.

* 'పాడింది, కట్టారు' పదాలు జరిగిపోయిన పనిని తెలుపుతున్నాయి. ఇట్లా క్రియ జరిగిపోయిన కాలాన్ని తెలిపితే దాన్ని **భూత కాలం** (భూతకాల క్రియ) అంటారు.
* 'ఆడుతున్నాడు, ఏడుస్తున్నది' పదాలు జరుగుతున్న పనిని తెలుపుతున్నాయి. ఇట్లా క్రియ జరుగుతున్న కాలాన్ని తెలిపితే దాన్ని **వర్తమాన కాలం** (వర్తమానకాల క్రియ) అంటారు.
* 'వెళుతుంది, జరుగుతుంది' పదాలు జరుగబోయే పనిని తెలుపుతున్నాయి. ఇట్లా క్రియ జరుగబోయే కాలాన్ని తెలిపితే దాన్ని **భవిష్యత్ కాలం** (భవిష్యత్కాల క్రియ) అంటారు.

**ఆ) కింది వాక్యాలు చదువండి. క్రియలు ఏకాలంలో ఉన్నాయో రాయండి.**

1) సీతారాములు అడవికి వెళ్తున్నారు. ______
2) రాముడు రావణుని సంహరించాడు. ______
3) గాయత్రి రేపు డాన్స్ పోటీలో పాల్గొంటుంది. ______
4) వచ్చే యేడు వర్షాలు బాగా పడతాయి. ______
5) సుధీర్ పరీక్ష కోసం బాగా చదువుతున్నాడు. ______
6) పోయినసారి జాతర బాగా జరిగింది. ______

**ప్రాజెక్టు పని**

♦ మీ తరగతి గ్రంథాలయంలో చిన్నయసూరి స్నేహం గురించి రాసిన ఏదైనా కథను సేకరించి రాయండి. తరగతి గదిలో ప్రదర్శించండి.

**సూక్తి**

భూతదయయే ధర్మము.
ఆరోగ్యమే సౌఖ్యము.
స్నేహమే సద్భావము.
– హితోపదేశం

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# చదువు - ఆనందించు

## తెలుగు సంవత్సరాలు

దీపిక చేతిలోని శుభలేఖను చూసుకుంటూ మురిసిపోతోంది. ఇంట్లోకి వస్తున్న హారిక "ఏమిటమ్మా! అలా నీలో నీవే సంతోషపడుతున్నావు?" అంటూ దగ్గరకు వచ్చింది. "మా బాబాయి కొడుకు రాముకి పెళ్ళికుదిరింది. ఇదిగో శుభలేఖ" అంటూ దాన్ని హారికకు ఇచ్చింది. హారిక శుభలేఖ చదివింది.

శుభలేఖలో 'ప్లవ' నామ సంవత్సరం అని ఉంది. "అమ్మా! ఇది 2021వ సంవత్సరం కదా! ఇందులో ఇలా రాశారేమిటి?" అని అడిగింది హారిక.

ఓహో? అదా నీ సందేహం! పోయిన నెలలో మనం 'ఉగాది' పండుగ జరుపుకున్నాం గుర్తుందా?" "గుర్తుందమ్మా! ఆ రోజు కొత్త సంవత్సరం వచ్చిందని నువ్వు ఉగాది పచ్చడి చేశావు. తాతయ్య పంచాంగశ్రవణం చేశాడు కదా!" "బాగా గుర్తుందే! 'ప్లవ' అనేది ఒక తెలుగు సంవత్సరం పేరు" అంది దీపిక. "ఈ సంవత్సరాలు అనేవి ఎందుకమ్మా?" అడిగింది హారిక. చరిత్రలో ఎప్పుడు ఏం జరిగిందో చెప్పడానికి సంవత్సరాలు అవసరం కదా! అందుకని మన పెద్దలు సంవత్సరాల లెక్కలు, వాటికి పేర్లు ఏర్పాటు చేశారు."

"అంటే ఒక్కో సంవత్సరానికి ఒక్కో పేరు ఉంటుందన్నమాట" అంది హారిక.

"ఔను, మనకు తెలుగులో అరవై సంవత్సరాలు ఉన్నాయి" అంది దీపిక.

"వాటిపేర్లు నీకు తెలుసా? చెప్పవా అమ్మా!" అంది హారిక.

"తెలుసు!" అని అమ్మ సంవత్సరాల పేర్లు చెప్పింది. హారిక రాసుకుంది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. ప్రభవ | 11. ఈశ్వర | 21. సర్వజిత్తు | 31. హేవిళంబి | 41. ప్లవంగ | 51. పింగళ |
| 2. విభవ | 12. బహుధాన్య | 22. సర్వధారి | 32. విళంబి | 42. కీలక | 52. కాళయుక్తి |
| 3. శుక్ల | 13. ప్రమాది | 23. విరోధి | 33. వికారి | 43. సౌమ్య | 53. సిద్ధార్థి |
| 4. ప్రమోదూత | 14. విక్రమ | 24. వికృతి | 34. శార్వరి | 44. సాధారణ | 54. రౌద్రి |
| 5. ప్రజోత్పత్తి | 15. వృష | 25. ఖర | 35. ప్లవ | 45. విరోధికృతు | 55. దుర్మతి |
| 6. ఆంగీరస | 16. చిత్రభాను | 26. నందన | 36. శుభకృతు | 46. పరీధావి | 56. దుందుభి |
| 7. శ్రీముఖ | 17. స్వభాను | 27. విజయ | 37. శోభకృతు | 47. ప్రమాదీచ | 57. రుధిరోద్గారి |
| 8. భవ | 18. తారణ | 28. జయ | 38. క్రోధి | 48. ఆనంద | 58. రక్తాక్షి |
| 9. యువ | 19. పార్థివ | 29. మన్మథ | 39. విశ్వావసు | 49. రాక్షస | 59. క్రోధన |
| 10. ధాత | 20. వ్యయ | 30. దుర్ముఖి | 40. పరాభవ | 50. నల | 60. అక్షయ |

"ఈ అరవై సంవత్సరాలు పూర్తి అయిపోతే ఎలాగమ్మా! మళ్ళీ కొత్త పేర్లు వస్తాయా?" సందేహం వెలిబుచ్చింది హారిక. అమ్మ చిరునవ్వు నవ్వింది. "ఈ అరవై సంవత్సరాలు ఇదే వరసలో ఒకదాని తరువాత ఒకటి మళ్ళీ వస్తాయి. ఈ వరస పూర్తి అయిన తర్వాత మళ్ళీ ఇవే మొదలవుతాయి. దీన్నే షష్టివర్ష చక్రం అంటారు." అని చెప్పింది దీపిక.

ఈ పేర్లను నేను చదివి జ్ఞాపకం పెట్టుకొంటాను. నోటికి నేర్చుకొంటాను. నేను తెలుసుకున్న ఈ తెలుగు సంవత్సరాల పేర్లను మా మిత్రులకు కూడా తెలియజేస్తాను", అంటూ సంతోషంగా వెళ్ళింది హారిక.

SCERT TELANGANA

# 4 బతుకమ్మ పండుగ

– తిగుళ్ళ వేంకటేశ్వర శర్మ

కింది బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులను చెప్పండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

1. పై బొమ్మలో ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?
2. టపాకాయలు ఏ పండుగ సందర్భంగా కాలుస్తారు?
3. మీకు తెలిసిన మరికొన్ని పండుగల పేర్లు చెప్పండి.
4. పండుగల సందర్భంగా ప్రత్యేకంగా సిద్ధం చేసుకొనే ఆహార పదార్థాల పేర్లు కొన్ని చెప్పండి.

### పాఠం ఉద్దేశం

పండుగలు జరుపుకోవడం మన సంస్కృతిలో ఒక భాగం. ఇంటిల్లిపాదికీ పండుగలు ఆనందాన్ని కలిగిస్తాయి. అటువంటి పండుగల్లో బతుకమ్మ పండుగ ఒకటి. తెలంగాణ సంస్కృతికి ఒక ప్రతీక బతుకమ్మ. బతుకమ్మ పండుగ విశిష్టతను, తద్వారా మన సంస్కృతిలోని విశేషాలను తెలియజేయడం ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'గేయ' ప్రక్రియకు చెందినది. పాడుకోవడానికి వీలైనది గేయం. మాత్రా ఛందస్సులతో, అంత్యప్రాసలతో కొనసాగుతుంది.

తిగుళ్ళ వేంకటేశ్వర శర్మ రచించిన 'వానకారు' నుండి ఈ పాఠం తీసుకోబడింది.

## కవి పరిచయం



04-04-1931
15-11-2020

*తిగుళ్ళ వేంకటేశ్వర శర్మ 1931 ఏప్రిల్ 4న ప్రస్తుత కామారెడ్డి జిల్లా బిక్కనూరులో జన్మించాడు. బాల్యంలో సంస్కృతం చదువుకొని, తెనాలి సంస్కృత కళాశాల నుండి 'సాహిత్య విద్యా ప్రవీణ' పొందాడు. 1971 నుండి 1991 వరకు కామారెడ్డిలోని ప్రాచ్య విద్యాపరిషత్తు ప్రాచ్య కళాశాలకు ప్రధానాచార్యులుగా సేవలందించాడు. 1959లో ఇతడు రచించిన 'వానకారు' బాలగేయ సంపుటి తెలంగాణలోనే తొలి బాలగేయ సంపుటిగా పేరుపొందింది. వేంకటేశ్వర శర్మ కవిగా, రంగస్థల నటునిగా, సంగీతవేత్తగా సుప్రసిద్ధుడు. ఇతడు రచించిన 'సంధ్యావందన భాష్యమ్' పలువురి మన్ననలు పొందింది. అనేక పురస్కారాలు పొందిన వేంకటేశ్వర శర్మ తన 90వ యేట 2020 నవంబరు 15న పరమపదించాడు.*

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయులు గేయం పాడుతుంటే జాగ్రత్తగా వినండి. మీరు పాడండి.
- మీ ఉపాధ్యాయులు చెప్పే గేయ సారాంశం వినండి. బొమ్మ ద్వారా తెలుసుకున్న విషయాలను పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాల క్రింద గీత గీయండి.
- గీతగీసిన పదాలకు అర్థాలను పదపట్టిక, నిఘంటువు చూసి లేదా మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

## I

పది దినాలకే దసరా
పండుగ రాబోవుననగ,
పండుగొకటి వచ్చెనదే
బతుకమ్మల పండుగయట!

ఆడువారికీ పండుగ
అతిముఖ్యమ్మయినదియట!
అయినా మగపిల్లవాండ్ర
కధికమైన పాత్ర గలదు.

రంగు రంగు పూలతోడ
అంగనలందరు తప్పక
పళ్ళెరమున చక్కగాను
బతుకమ్మను పేర్చెదరట

పడతులంత ప్రతిదినమును
బడికెదురుగ వీధిలోన
బతుకమ్మలు వెట్టి, చుట్టు
పాడుకొంచు తిరిగెదరట!

## II


పిన్న వారేకాక, ఊరి
పెద్దవారు గూడ నటకు
వచ్చుచుందురట! నిత్యము
బతుకమ్మ ఆటచూడ.

చద్దుల బతుకమ్మనాడె
సమాప్తియగు నీపండుగ
ఇది దసరా రేపోమరి
యెల్లుండో యనగ నగును.

చద్దుల బతుకమ్మ నాడు
శ్రద్ధతోడ ఆడువారు
పెద్ద పెద్ద బతుకమ్మల
బెట్టి యాడుచుండిరపుడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. బతుకమ్మ పండుగ ఎప్పుడు వస్తుంది?
2. బతుకమ్మలను పేర్చిన తరువాత ఏం చేస్తారు?



SCERT TELANGANA



బెనగిల్లియున్న పెద్ద
బొంగరాలో యన్నట్లుగ
బడిముందుగ వీథిలోన
బతుకమ్మలు గనబడినవి.

గుడికిందికి దిగివచ్చిన
గోపురాలో యన్నట్లుగ
బడిముందుగ వీథిలోన
బతుకమ్మలు గనబడినవి.

**ఆలోచించండి - చెప్పండి**

1. బతుకమ్మలు ఎలా ఉన్నాయి?
2. బతుకమ్మల ఆట చూడటానికి ఎవరెవరు వస్తారు?

## III

చిత్తుడు గొట్టాలలోన
చిత్తుకాగితాల నుంచి
చిన్నవాండ్లు ఎవరిపైనో
చిమ్ముచుండిరెటువైపో!

అస్తమాన మగువరకును
ఆడియాడి యాడు వారు
బతుకమ్మల చెరువులోన
బడవేసిరి సంబరమున

బతుకమ్మల సాగనంపి
బయలుదేరి రాదువారు
చిన్నవాళ్ళు చెరువు నీళ్ళు
చేతులతో ఎగదోడిరి

నీటదేలి అలల దూలి
ఆటాడుచు మెలమెల్లగ
పడవల వలె చెరువులోకి
బతుకమ్మలు పయనించెను!

**ఆలోచించండి - చెప్పండి**

1. చిన్న పిల్లలేం చేసేవారు?
2. బతుకమ్మలు నీళ్ళలో ఏ విధంగా ప్రయాణిస్తున్నాయి?

SCERT TELANGANA

## సారాంశం

దసరా కన్నా పదిరోజుల ముందే బతుకమ్మ పండుగ మొదలయింది. ఆడవాళ్ళకు ముఖ్యమైన పండుగ అయినప్పటికీ మగపిల్లల పాత్ర అధికంగా ఉండే పండుగ ఇది. రంగు రంగుల పూలను సేకరించి, గిన్నె (తాంబాలం/పళ్ళెం)లో స్త్రీలు బతుకమ్మలను పేరుస్తారు. పేర్చిన బతుకమ్మలను వీథిలో ఉంచి, పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో ఆడుకుంటారు.

ఈ బతుకమ్మ ఆట చూడటానికి పిల్లలు, పెద్దలు, ఊరి జనమంతా వస్తారు. చద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ పూర్తవుతుంది. దీని తరువాత ఒకటి రెండు రోజులకు దసరా పండుగ వస్తుంది.

చద్దుల బతుకమ్మనాడు శ్రద్ధతో పెద్ద పెద్ద బతుకమ్మలను పేరిచారు. ఈ బతుకమ్మలు బోర్లించిన బొంగరాలవలె, గుడి కిందకు వచ్చిన గోపురాలవలె కనిపించాయి. బడి ముందు వీధిలో ఉంచిన ఈ బతుకమ్మల చుట్టూ మహిళలతో పాటలు పాడుతూ ఆడుతున్నారు.

పెద్దలంతా బతుకమ్మలు ఆడుతుంటే ఎటువైపో ఎవరిపైనో చిన్న పిల్లలు చిత్తుడు గొట్టాల్లో చిన్న చిన్న కాగితపు ముక్కలుంచి చిమ్ముతున్నారు. చీకటిపడేవరకు బతుకమ్మలు ఆడుకొని సంతోషంగా చెరువుల్లో నిమజ్జనం చేసారు. (వదలి పెట్టారు). బతుకమ్మలను నీళ్ళలో సాగనంపుతూ, చెరువు నీళ్ళను దోసిళ్ళతో ఎగతోడారు చిన్నవాళ్ళు.

నీటి అలలమీద తేలియాడుతూ, ఆటలాడుతూ మెల్లగ సాగే బతుకమ్మలు పడవల్లాగా ప్రయాణించాయి. బతుకమ్మ పండుగ ఊరు ఊరంతా సంతోషాన్ని నింపుతుంది.

# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**

1) బతుకమ్మ పండుగ గేయాన్ని ఆలపించండి.

2) బతుకమ్మ పండుగను ఎలా జరుపుకొంటారో మాట్లాడండి..

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది గేయ పాదాలు తారుమారైనాయి. సరిచేసి రాయండి.**

చిమ్ము చుండి రెటువైపో ______________________

చిన్నవాండ్లు ఎవరిపైనో ______________________

చిత్తుడు గొట్టాలలోన ______________________

చిత్తు కాగితాల నుంచి ______________________

SCERT TELANGANA

ఆ) పాఠం ఆధారంగా కింది వాక్యాలలో తప్పొప్పులను (x, ✓) గుర్తించండి..

1) బతుకమ్మ పండుగ ఆడవాళ్ళకు ముఖ్యమైనది. ( )

2) దసరా తరువాత పది రోజులకు బతుకమ్మ పండుగ వస్తుంది. ( )

3) చద్దుల బతుకమ్మతో, బతుకమ్మ పండుగ పూర్తవుతుంది. ( )

4) బతుకమ్మలు నీళ్ళలోకి పడవల్లాగా ప్రయాణిస్తున్నాయి. ( )

5) పెద్దవాళ్ళందరూ చెరువు నీళ్ళు చేతులతో ఎగదోడుతున్నారు. ( )

ఇ) కింది సంభాషణను చదువండి. ప్రశ్నలకు జవాబులను రాయండి.

రహీం : హలో! రాబర్ట్ ఎలా ఉన్నావు?

రాబర్ట్ : బాగున్నాను రహీం! నువ్వెలా ఉన్నావు?

రహీం : బాగున్నాను. ఎన్ని రోజులైందో కదా! మనం కలిసి.

రాబర్ట్ : రంజాన్ నాడు కలిశాం కదా! మీ యింట్లో ఖీర్ తాగాము. బిర్యానీ తిన్నాము.

రహీం : అవునవును. నీకింకా గుర్తుందా?

రాబర్ట్ : ఎలా మరచిపోతాను! అన్నట్లు రేపు క్రిస్టమస్ పండుగ కదా! నువ్వు తప్పక మా యింటికి రావాలి.

రహీం : అలాగే వస్తాను. ఈ పండుగ విశేషాలేమిటి?

రాబర్ట్ : ఉదయంలేచి స్నానంచేసి కొత్తబట్టలు వేసుకుంటాం. చర్చికి వెళ్ళి ప్రార్థన చేస్తాం. ఇంటికి వచ్చి భోజనం చేసి విశ్రాంతి తీసుకుంటాం.

రహీం : క్రిస్మస్ తాతయ్య (శాంతాక్లాజ్) బహుమతులిస్తాడుగదా!

రాబర్ట్ : ఆ! అవును సాయంత్రం క్రిస్మస్ ట్రీ దగ్గర శాంతాక్లాజ్ గిఫ్టులు, చాక్లెట్లు ఇస్తాడు. అందరూ ఎంజాయ్ చేస్తారు. నువ్వురా! రహీం.

రహీం : తప్పకుండా వస్తాను.

రాబర్ట్ : మా అమ్మానాన్నలతో కలిసి షాపింగ్ వెళ్ళాలి రహీం. రేపు కలుద్దాం! సరేనా?

రహీం : ఒకే! బై బై.

1) రహీం వాళ్ళు జరుపుకున్న పండుగ ఏమిటి? ______________________

2) ఖీర్ ఎవరి ఇంట్లో తాగారు? ______________________

3) రాబర్ట్ వాళ్ళు ఏ పండుగ జరుపుకోబోతున్నారు? ______________________

4) క్రిస్టమస్‌కు బహుమతులిచ్చేదెవరు? ______________________

5) అమ్మానాన్నలతో కలిసి షాపింగ్‌కు వెళ్ళేదెవరు? ______________________

SCERT TELANGANA

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

1) బతుకమ్మలను ఎలా పేరుస్తారు?

2) బతుకమ్మ పండుగ పిల్లలకు ఏవిధంగా సంతోషాన్నిస్తుంది?

3) బడి దగ్గర బతుకమ్మలు ఎలా కన్పిస్తున్నాయని కవి చెప్పాడు?

4) బతుకమ్మ ఆట ఎలా ఆడుతారు?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబును రాయండి.**

1) బతుకమ్మ పండుగ విశేషాలను సొంతమాటల్లో రాయండి.

### సృజనాత్మకత

1) ఇటీవల మీరు జరుపుకొన్న పండుగ విశేషాలను వివరిస్తూ మిత్రునికి / మిత్రురాలికి లేఖ రాయండి.

(లేదా)

మరికొన్ని రోజుల్లో రానున్న పండుగ సందర్భంగా, మీ మిత్రునికి / మిత్రురాలికి పంపడానికి గ్రీటింగ్ కార్డును తయారుచేయండి.

## III. భాషాంశాలు

### పదజాలం

**అ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలను రాయండి.**

1) వర్షాలు <u>అధికంగా</u> కురవడంతో చెరువుల అలుగులు పారుతున్నాయి.

అధికం = ______________________

2) <u>పడతి</u> జడలో పూలుపెట్టుకున్నది.

పడతి = ______________________

3) పతంగులు ఎగరేస్తుంటే <u>సంబురం</u> కలుగుతుంది.

సంబురం = ______________________

SCERT TELANGANA

**ఆ) కింది వాక్యాలలో ఒకే అర్థాన్నిచ్చే పదాలున్నాయి. వాటిని గుర్తించి రాయండి.**

1) దసరా పండుగ నాడు పాలపిట్టను చూస్తారు. ఈ పర్వము రోజు శమీపూజ చేస్తారు.

________________, ________________

2) సముద్రంలో తరంగాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. ఆ అలల చప్పుడు భయపెడుతోంది.

________________, ________________

3) సూర్యుడు నిత్యము ఉదయిస్తాడు. అతనికి ప్రతిదినం నేను మొక్కుతాను.

________________, ________________

**ఇ) కింది పదాల వరుసల్లో వేరుగా ఉన్న పదాన్ని గుర్తించి రాయండి.**

1) దసరా, బక్రీద్, క్రిస్టమస్, లడ్డూ : ________________

2) పాలకూర, మిఠాయి, వంకాయ, ఆలుగడ్డ : ________________

3) పేపరు, పెన్ను, పెన్సిల్, సెల్‌ఫోన్ : ________________

4) ఉరుము, మెరుపు, చెట్టు, వర్షం : ________________

**ఈ) కింది పట్టికలో వివిధ పండుగల పేర్లున్నాయి. వెతికి రాయండి.**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| సం | క్రాం | తి | ద | శ్వ | ప్ర | క్రి | శి | భా | జై |
| ఓ | క్రా | ఉ | క్ష | స | జ | స్ట | వ | ను | లీ |
| దాం | నం | లే | గా | రీ | రా | మ | రా | హో | రి |
| ల | షో | ఈ | నో | ది | జ | స్ | త్రి | శా | వా |
| స్వ | స్ట | శ్రీ | రా | మ | న | వ | మి | ఖీ | బ |
| ర్ | ళి | వ | పా | దీ | ద | స | రా | పం | క్రీ |
| శ్రీ | రం | జా | న్ | మొ | హ | ర్రం | స్వ | మ | ద్ |

ఉదా: ఉగాది

1) ________________

2) ________________

3) ________________

4) ________________

5) ________________

6) ________________

7) ________________

8) ________________

SCERT TELANGANA

## వ్యాకరణాంశాలు

**అ) కింది వాక్యాలను సరైన విభక్తి ప్రత్యయాలతో పూరించండి.**

**( తో, వలన, లో, కొరకు, కి )**

1) సిరి ____________ పాటలు పాడటమంటే బాగా ఇష్టం.

2) రఫీ పెన్ను ____________ రాస్తున్నాడు.

3) విలియం బాగా చదువడం ____________ పోటీలో నెగ్గాడు.

4) బీరువా ____________ పుస్తకాలున్నాయి.

5) మా ____________ అమ్మ వంట చేసింది.

**ఆ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలు ఏ భాషాభాగాలో గుర్తించి రాయండి.**

1) అగర్వాల్ మిఠాయి <u>తింటున్నాడు.</u> : ____________

2) <u>సలీం</u> మార్కెట్‌కు వెళ్ళాడు. : ____________

3) మా బడి గోడలపై <u>అందమైన</u> చిత్రాలున్నాయి. : ____________

4) <u>నేను</u> రోజూ బడికి వస్తాను. : ____________

### సమాపక క్రియ

1) హర్భజన్ బంతి విసిరాడు.

2) డేవిడ్ బడికి వచ్చాడు.

3) షరీఫ్ పుస్తకం చదివాడు.

**విసిరాడు, వచ్చాడు, చదివాడు** అనే పదాలు పూర్తయిన పనిని చెబుతున్నాయి కదా! పనితోపాటే వాక్యం కూడా పూర్తయిందని గమనించారా? ఈ విధంగా పని పూర్తయినట్లు తెలిపే క్రియను 'సమాపక క్రియ' అంటారు.

### అసమాపక క్రియ

* **కింది వాక్యాలను చదువండి. క్రియలను పరిశీలించండి.**

**ఈ పాఠంలో ఉన్న క్రియాపదాలు కొన్ని కింద ఉన్నాయి. వాటిని పరిశీలించండి.**

**<u>చూశాడు</u>, <u>కాలిపోయింది</u>, <u>పడిపోయాను</u>** ఈ పదాలు వాక్యభావాన్ని పూర్తయినట్లుగా తెలుపుతున్నాయి కదా! ఇట్లా వాక్యభావాన్ని పూర్తిగా తెలిపే క్రియా పదాలను **'సమాపక క్రియలు'** అంటారు.

**<u>చూసి</u>, <u>వచ్చి</u>, <u>తిని</u>** ఇటువంటి క్రియా పదాలు పూర్తికాని పనిని తెలిపే పదాలు. ఈ పదాలు వాక్యభావాన్ని అసంపూర్తిగా తెలిపే క్రియా పదాలు. వీటిని **'అసమాపక క్రియలు'** అంటారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఇ) **మీరు రోజు రకరకాల పనులు చేస్తుంటారు కదా! పనులను తెలియజేసే క్రియాపదాలు రాయండి. వాటికి అసమాపక క్రియాపదాలు రాసి వాటితో వాక్యాలు రాయండి.**

ఉదా: నిద్ర లేచాను – నిద్రలేచి

నేను ఉదయాన్నే నిద్రలేచి, ముఖం కడిగాను.

1) రాజు స్నానం చేసి, గుడికి వెళ్ళాడు.

2) మనీషా అంగడికి వెళ్ళి, సరుకులు తెచ్చింది.

3) సౌరవ్ లేఖరాసి పోస్టు డబ్బాలో వేశాడు.

పై వాక్యాల్లో **'చేసి, వెళ్ళి, రాసి'** అనే పదాలు ఎలా ఉన్నాయి? పనిపూర్తయింది. కానీ వాక్యం పూర్తికాలేదని గమనించారు కదా! ఈ విధంగా పనిపూర్తయి, వాక్యాన్ని అసంపూర్ణంగా మిగుల్చుతున్న క్రియలను **'అసమాపక క్రియ'** అంటారు.

ఈ) **కింది వాక్యాలలోని అసమాపక, సమాపక క్రియలను గుర్తించండి. రాయండి.**

1) రోహిత్ సినిమా చూసి ఇంటికి వచ్చాడు.

అసమాపక క్రియ : ______________________

సమాపక క్రియ : ______________________

2) ఎలిజబెత్ బొమ్మలు గీసి ప్రదర్శనకు పెట్టింది.

అసమాపక క్రియ : ______________________

సమాపక క్రియ : ______________________

3) కిరణ్ ల్యాబ్‌కు వెళ్ళి ప్రయోగాలు చేశాడు.

అసమాపక క్రియ : ______________________

సమాపక క్రియ : ______________________

4) శరత్ స్నానం చేసి గుడికి వచ్చాడు.

అసమాపక క్రియ : ______________________

సమాపక క్రియ : ______________________

**ప్రాజెక్టు పని**

- ఏవైనా రెండు సామూహికంగా చేసుకునే పండుగల గురించి సమాచారం సేకరించి రాయండి. మీ తరగతి గదిలో ప్రదర్శించండి.

**నీతి**

**ఆచారాలు, సంప్రదాయాల వెనుక శాస్త్రీయత దాగి ఉంటుంది. ఈ ఆచార వ్యవహారాలు, భాష, వేషధారణ, మొదలైనవన్నీ కలిస్తేనే సంస్కృతి. కాబట్టి మన సంస్కృతిని పరిరక్షించుకోవడం మన కర్తవ్యం.**

SCERT TELANGANA

# చదువు - ఆనందించు

## క్రిస్మస్

ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండుగలలో క్రిస్మస్ పండుగ ఒకటి. ఈ పండుగ క్రైస్తవులకు అతిపెద్ద పండుగ. ఇది ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన జరుపుకుంటారు. ఈ పండుగను క్రిస్మస్ ఈవ్, క్రిస్మస్, బాక్సింగ్ దినం అనే మూడు రోజులుగా జరుపుకుంటారు. ఇవి ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో 24, 25, 26 తేదీలనాడు వస్తాయి.

సంప్రదాయ కథనాల ప్రకారం జీసస్ ఒక పశువులశాలలో, పశువుల మధ్య పుట్టాడని, జన్మించగానే ఆయన తల్లి మేరీ మాత ఆయనను వస్త్రాలతో చుట్టి వారున్న ధర్మశాలలో ఖాళీ లేనందున పశువుల కొట్టంలోనే ఉంచవలసి వచ్చిందని 'బైబిలు' చెబుతున్నది. ఆయన పుట్టిన రోజు రాత్రి ఆ ఊరికి పక్కనున్న పొలాల్లో కొందరు పశువుల కాపర్లు తమ గొర్రెల మందలను కాపలా కాస్తున్నారు. అప్పుడు ఒక దేవదూత ఆకాశం నుంచి వారి ముందుకు దిగి వచ్చాడు. ఆ దూత చుట్టూ ఉన్న వెలుగుకు గొర్రెల కాపరులు భయపడ్డారు. దేవదూత వాళ్ళతో "భయపడకండి ఇదిగో! మీకొక సంతోషకరమైన శుభవార్త. ఇవ్వాళ బెత్లహేంలోని ఒక పశువుల పాకలో లోకరక్షకుడు పుట్టాడు. ఆయన అందరికీ ప్రభువు. ఒక పసికందు పొత్తిగుడ్డలో చుట్టబడి పశువులశాలలో ఉన్న దాణాతొట్టెలో పడుకుని ఉంటాడు. ఇదే మీకు ఆనవాలు". దేవదూత ఇలా చెబుతుండగా పొలమంతా దేవదూతలతో నిండిపోయింది. వాళ్ళంతా దేవునికి స్తుతి గీతాలు పాడి మాయమయ్యారు. గొర్రెల కాపరులు హుటాహుటిన వెళ్ళి దేవదూత చెప్పిన పశువుల పాకకు చేరుకున్నారు. అక్కడ తొట్టెలో పడుకుని ఉన్న శిశువును చూశారు.

అలా 2000 సంవత్సరాల కిందట డిసెంబర్ 24వ తేదీ అర్ధరాత్రి ఏసుక్రీస్తు జన్మించాడు. అందుచేత ఆ మరునాడు అంటే డిసెంబర్ 25వ తేదీ క్రిస్మస్ పండుగని జరుపుకుంటున్నారు.

ఈ పండుగకు క్రైస్తవులు తమ ఇళ్ళను, చర్చిలను అలంకరిస్తారు. వెదురుబద్దలతో, రంగు కాగితాలతో ఒక పెద్ద నక్షత్రాన్ని తయారుచేసి ఇంటికప్పు మీద ఎత్తులో పెడుతారు. రాత్రివేళ దీపాలంకరణలతో ఇళ్ళు, చర్చీలు అందంగా ఉంటాయి. ప్రతిఇంట్లోనూ ఒక క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేస్తారు. ఇది ఈ పండుగ ప్రత్యేకత. ఈ చెట్టును రంగురంగుల కాగితాలతోనూ, కాగితపు నక్షత్రాలతోనూ, చిరుగంటలతోనూ, చిన్నచిన్న గాజు గోళాలతోనూ అలంకరిస్తారు. మరొక విశేషం ఉన్నది. క్రిస్మస్ కిందటి రాత్రి శాంతాక్లాజ్ (ఫాదర్ క్రిస్మస్) ఆకాశం నుండి ధ్రువపు జింకలు లాగే బండిలో వచ్చి పిల్లలకు బహుమతులు ఇస్తాడని నమ్ముతారు. క్రిస్మస్ రోజున బంధువుల ఇళ్ళకు, మిత్రుల ఇళ్ళకు వెళ్ళి ప్రేమాభిమానాలతో క్రిస్మస్ శుభాకాంక్షలు చెబుతారు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 5 అలంపురం

– గడియారం రామకృష్ణ శర్మ

కింది బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులను చెప్పండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. పై బొమ్మలో ఏమేం ఉన్నాయి?
2. ఇటువంటి ప్రదేశాలకు ఎప్పుడైనా వెళ్ళారా?
3. మీరు వెళ్ళిన ప్రదేశాల ప్రత్యేకతలు చెప్పండి.


## పాఠం ఉద్దేశం

తెలంగాణలోని ప్రసిద్ధ పర్యాటక పుణ్యక్షేత్రం గురించి తెలియజేయడం ఈ పాఠం ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

గడియారం రామకృష్ణ శర్మ గారు రచించిన 'దక్షిణకాశి శ్రీ అలంపుర క్షేత్రము' గ్రంథానికి సంక్షిప్త రూపం ఇది.

## రచయిత పరిచయం



1919-2006

గడియారం రామకృష్ణ శర్మ అనంతపురం జిల్లాలో పుట్టాడు. చిన్నతనం నుండి ప్రస్తుత జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూరులో జీవించాడు. కవి, పరిశోధకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త అయిన శర్మ ఆంధ్ర సారస్వత పరిషత్తు వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. చంద్రహాసోపాఖ్యానము, పాంచజన్యము, కన్నడ సాహిత్య సౌరభము, పంజాబు సాహిత్యము వంటి గ్రంథాలు రచించాడు. తెలంగాణ శాసనములు రెండవ సంపుటం, సింహాసన ద్వాత్రింశిక, కేయూర బాహు చరిత్ర వంటి గ్రంథాలు పరిష్కరించాడు. నిజాం విమోచనోద్యమంలో భాగంగా 'భాగ్యనగర్ రేడియో'ను రహస్యంగా నడిపాడు. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడు. వితంతు వివాహం చేసుకున్నాడు. 'శతపత్రమ'నే పేరుతో రాసిన ఆత్మకథకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటుతో సత్కరించింది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చదివే పాఠాన్ని వినండి. మీరూ చదువండి.
- మీ టీచర్ చెప్పే పాఠం సారాంశాన్ని వినండి. బొమ్మ ద్వారా తెలుసుకొన్న విషయాలను సారాంశంతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకోండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

# I



అలంపురము మహబూబ్ నగర్ జిల్లాయందున్నది. ఉత్తరవాహిని అగు తుంగభద్రా తీరమునందున్న ఈ క్షేత్రమును దక్షిణకాశి అంటారు. సికిందరాబాద్ - ద్రోణాచలం రైలు మార్గమున కర్నూలుకు సమీపమున ఈ క్షేత్రం ఉన్నది. ఈ గ్రామమును ప్రస్తుతము అలంపూరు అనుచున్నారు. శాసనములలో హలంపుర, హతంపుర, అలంపురము లనియు, స్థలపురాణమున హేమలాపురమనియు ఈ గ్రామము వ్యవహరించబడినది.

దక్షిణాపథమందలి ప్రాచీన శైవక్షేత్రములలో శ్రీశైలము పురాణ ప్రసిద్ధమైనది. ఈ మహాక్షేత్రమునకు నాలుగు దిక్కులలో నాలుగు ద్వారములున్నవి. తూర్పున త్రిపురాంతకము, దక్షిణమున సిద్ధవటము, పశ్చిమమున అలంపురము, ఉత్తరమున ఉమామహేశ్వరము. స్థల పురాణమున ఈ క్షేత్రము భాస్కరక్షేత్రమని, పరశురామ క్షేత్రమని, దక్షిణకాశి అని వర్ణింపబడినది.

**ఆలోచించండి - చెప్పండి**

1. శాసనములు అంటే ఏమిటి? అవి ఎలా ఉపయోగపడుతాయి?

# II

### దక్షిణకాశి

కాశిక్షేత్రమునకు ఈ క్షేత్రమునకు చాలా పోలికలు కలవు. కాశిలో గంగానది, విశ్వేశ్వరుడు, విశాలాక్షి, 64 ఘట్టములున్నవి. సమీపములో త్రివేణీ సంగమమున్నది. బ్రహ్మేశ్వరుడు, జోగుళాంబ, పాపనాశిని, మణికర్ణిక మొదలైన 64 ఘట్టములున్నవి. సమీపమున కృష్ణా, తుంగభద్ర సంగమమున్నది. దక్షిణకాశి అనుటకిది అన్ని విధముల తగియున్నది. పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్యచరిత్రయందు ఈ క్షేత్ర మహిమను, ఇందలి తీర్థములను వర్ణించినాడు.

మతదృష్టితో నీ స్థలము చాలా ముఖ్యమైనదని చెప్పవచ్చును. వైదిక మతములైన శైవ, వైష్ణవ, శాక్తేయ, గాణాపత్య, సౌర, స్కాందములను షణ్మతములకు చెందిన దేవతామూర్తులిచట నుండుట విశేషము.



పూర్వమిచట బ్రహ్మదేవుడు తపస్సుచేసి శివలింగమును ప్రతిష్ఠించినందున ఆ లింగమునకు బ్రహ్మేశ్వరుడని పేరు వచ్చెను. ఈ క్షేత్రమునకు బ్రహ్మేశ్వర క్షేత్రమని పేరు వచ్చుటకు ఇచటి నవబ్రహ్మలయములే కారణము. నవబ్రహ్మలయములలో ప్రతిష్ఠింపబడినవన్నియు శివలింగములే.

వాటి పేర్లు చిత్రముగా నున్నవి. బాలబ్రహ్మ, కుమార బ్రహ్మ, అర్కబ్రహ్మ, వీరబ్రహ్మ, విశ్వబ్రహ్మ, గరుడబ్రహ్మ, స్వర్గబ్రహ్మ, తారకబ్రహ్మ, పద్మబ్రహ్మ అనునవి వాటిపేర్లు. నవబ్రహ్మలలో బాలబ్రహ్మేశ్వరుడు ప్రధానదైవము. బాలబ్రహ్మేశ్వర లింగమును రసలింగము అనెదరు. ఇది రససిద్ధులగు శిల్పాచార్యులచే మహౌషధీ సంస్కారమునందిన మహిమోపేతమైన రసలింగము. ఇతర క్షేత్రములలో సాధారణముగా బ్రహ్మ విగ్రహములు కానరావు. ఈ క్షేత్రములో విశేషముగ బ్రహ్మమూర్తులున్నవి.

అలంపురము ఒకప్పుడు ప్రసిద్ధ విద్యాపీఠమై యుండెను. ఇందలి స్థానాధిపతులందరును మహావిద్వాంసులై యుండిరి. ఆనాడు దేవాలయములు విజ్ఞాన నిలయములై ఉండెను.

**ఆలోచించండి - చెప్పండి**

1. ఈ బ్రహ్మేశ్వర క్షేత్రంలో పూజలు అందుకొనే దేవుడు ఎవరు?

# III

### జోగుళాంబ



ఈ క్షేత్ర అధిష్ఠాన దేవత జోగుళాంబ. భారతదేశమందలి అష్టాదశ శక్తి పీఠములలో చేరినది. శ్రీ జోగుళాంబ అమ్మవారు మహాకాళీ, మహాలక్ష్మీ, మహాసరస్వతీ స్వరూపముగా వర్ణింపబడినది. నిత్యనాథ సిద్ధుడు రచించిన రసరత్నాకరము అనుగ్రంథమున ఈ దేవతను యోగాంబ అని పేర్కొనినాడు. తాంత్రికుడైన మహాభైరవుడు యోగీశ్వరీ అని స్తుతించినాడు. ఈ జోగుళా శబ్దము యోగ శబ్దము కావచ్చును. ఆదిశంకరులు ఈ పీఠాన్ని సందర్శించినట్లు చరిత్రలో కలదు.

శ్రీ జోగుళాంబా అమ్మవారికి ప్రస్తుతము ఆలయము ఉన్న ప్రదేశములో చాళుక్య రాజులు భవ్యమైన ఆలయము నిర్మించియుండిరి. ఈ ఆలయము 14వ శతాబ్దములో బహమనీయుల దండయాత్రలో శిథిలమయినది. అప్పటి గ్రామస్థుల సహాయముచే అమ్మవారి విగ్రహము రక్షింపబడి శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయమునకు తరలింపబడినది. దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు దేవస్థాన ప్రత్యేక శ్రద్ధవలన అమ్మవారి ఆలయము శిథిలమైన ప్రాంతమున నిర్మింపబడినది. యథాతథముగా ఫిబ్రవరి 13వ తేదీ 2005వ సంవత్సరమున మాత ఆలయములో ప్రతిష్ఠింపబడినారు.



అష్టాదశ శక్తి పీఠములలో యే ఆలయం కూడా ఈ కలికాలంలో ఇంతవరకు పూర్తిస్థాయిలో నూతన పునర్నిర్మాణము జరుగలేదు. కేవలం 5వ శక్తి పీఠమైన శ్రీ జోగుళాంబాదేవి ఆలయం మాత్రమే అయినట్టుగా తెలుస్తున్నది.

**ఆలోచించండి - చెప్పండి**

1. దేవాలయాలు విజ్ఞాన నిలయాలు అని ఎలా చెప్పగలము?

ప్రాచీన భారత వాస్తు శిల్పములను, వైదిక మత వికాసమును, చారిత్రక విశేషములను తెలుసుకొనువారందరికిని ఈ క్షేత్రము తప్పక దర్శనీయమై యున్నది.

SCERT TELANGANA

# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**

1) ఈ పాఠం ద్వారా అలంపురం గురించి తెలుసుకున్నారు కదా! మీరు ఏదైనా కొత్త ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఏయే విషయాల గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తారో చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠంలోని కింది పేరాను చదువండి. కింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి.**

అలంపురం మహబూబ్ నగర్ జిల్లాయందున్నది. ఉత్తరవాహిని అగు తుంగభద్రా తీరమునందున్న ఈ క్షేత్రమును దక్షిణకాశి అందురు. సికిందరాబాద్ - ద్రోణాచలం రైలు మార్గమున కర్నూలుకు సమీపమున ఈ క్షేత్రము పట్టణము ఉన్నవి. ఈ గ్రామమును ప్రస్తుతము అలంపూరు అనుచున్నారు. శాసనములలో హలంపుర, హతంపుర, అలంపురము లనియు, స్థలపురాణమున హేమలాపురమనియు ఈ గ్రామము వ్యవహరింపబడినది.

1) కర్నూలుకు దగ్గరలో ఉన్న క్షేత్రమేది?

2) తుంగభద్రా నది ఎక్కడ ఉత్తరవాహినిగా మారుతుంది?

3) అలంపూరుకు ఉన్న ఇంకొన్ని పేర్లు ఏవి?

4) అలంపూరు ఏ జిల్లాలో ఉన్నది?

5) అలంపూరును దక్షిణకాశి అని ఎందుకంటారు?

**ఆ) కింది పేరాను చదువండి. ఇచ్చిన వాక్యాలు తప్పో, ఒప్పో బ్రాకెట్లో రాయండి.**

ఈ పురాతన గ్రామం పశ్చిమ చాళుక్యుల కాలం నుండి ఉన్నదని ఇక్కడ లభించిన పురాతత్వ ఆధారాలనుబట్టి తెలుస్తోంది. పశ్చిమ చాళుక్యులు నిర్మించిన రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి వేములవాడ ప్రసిద్ధి పొందింది. చారిత్రక ప్రసిద్ధి కలిగిన ఈ దేవాలయానికి సుదూర ప్రాంతాల నుండి యాత్రికులు వస్తూ ఉంటారు. ఈ ప్రాంతాన్ని పాలించిన మొదటి నరసింహునికి రాజాదిత్య అనే బిరుదు ఉండేది. ఆ బిరుదు

SCERT TELANGANA

పేరిటగాని లేదా అతడు కట్టించినందువలన గాని ఈ దేవాలయానికి ఈ పేరు వచ్చిందని భావిస్తున్నారు. రాజాదిత్య మొదటి వినయాదిత్య యుద్ధమల్లుని మనుమడు. దేవాలయానికి ఉత్తరాన ధర్మగుండం అనే కోనేరు ఉంది. గ్రామాన్ని ఆనుకుని ప్రవహించేవాగు ఈ కోనేటికి నీటి వనరు. మధ్యయుగాల్లో ఈ వేములవాడ చాళుక్యులకు రాజధానిగా ఉండేది. పుణ్యక్షేత్రంగానూ, వ్యాపార కేంద్రంగానూ కూడా వేములవాడ 11 శతాబ్ది నాటికే పేరొందింది.

1) వేములవాడలో రాజరాజేశ్వరస్వామి దేవాలయం ఉంది. ( )

2) రాజరాజేశ్వరుని బిరుదు రాజాదిత్య. ( )

3) ధర్మగుండంలోనికి వాగు నుండి నీరు వస్తుంది. ( )

4) వేములవాడ పశ్చిమ చాళుక్యుల కాలం నాటిది. ( )

5) వేములవాడ చారిత్రక గ్రామం. ( )

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

1) అలంపురానికి మతపరంగా ఉన్న ప్రత్యేకత ఏమిటి?

2) జోగులాంబ దేవాలయాన్ని ఎందుకు మళ్ళీ నిర్మించారు?

3) అలంపురంలోని శివలింగాల పేర్లు తెలుపండి.

4) శ్రీశైలానికి, అలంపురానికి గల సంబంధం తెలుపండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబును రాయండి.**

1) మీ ప్రాంతంలోని ఏదైనా ఒక పుణ్యక్షేత్రము గురించి పరిచయం చేయండి.

### సృజనాత్మకత

1) మీరు నివసిస్తున్న ప్రాంతం గొప్పదనాన్ని తెలుపుతూ ఒక వ్యాసం రాయండి.

SCERT TELANGANA

## III. భాషాంశాలు

### పదజాలం

అ) కింది వాక్యాలలోని గీత గీసిన పదాలకు సరైన అర్థాలు బ్రాకెట్‌లో ఇచ్చిన పదాల నుండి గుర్తించండి.

1) కన్నులకు సమీపంలో ముక్కు ఉంటుంది. (దగ్గర, దూరం)

2) దొంగతనం చేస్తే చేతులు నరకమని రాజు శాసనం చేసాడు. (నవ్వు, ఆజ్ఞ)

3) రామయ్య తన క్షేత్రంలో పంట బాగా పండించాడు. (పొలం, నాగలి)

4) భారతదేశ వాహినులలో గంగ పెద్దది. (పట్టణాలలో, నదులలో)

ఆ) పాఠంలో ఉన్న దిక్కుల పేర్లు రాయండి.

______________, ______________, ______________, ______________

ఇ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.

1) మార్గం : ______________________________

2) వర్ణించు : ______________________________

3) వ్యవహరించు : ______________________________

### వ్యాకరణాంశాలు

అ) కింది వాక్యాలను చదువండి. వాటిలోని సమాపక, అసమాపక క్రియలను గుర్తించండి. బ్రాకెట్‌లలో రాయండి.

1) పూర్వం బ్రహ్మ తపస్సు చేసి, శివలింగం ప్రతిష్ఠించాడు. ( ______________, ______________ )

2) రవి మహేశ్‌కు లేఖ రాసి, పోస్ట్ చేసాడు. ( ______________, ______________ )

3) స్వాతి మొదట జోగులాంబను దర్శించి, తరువాత బాలబ్రహ్మేశ్వరుని పూజించింది.
( ______________, ______________ )

పిల్లలూ మీకు సమాపక, అసమాపక క్రియల గురించి తెలుసు. అలాగే వాటి మధ్య తేడాలు కూడా తెలుసు కదా. కింద ఇచ్చిన సమాపక, అసమాపక క్రియలను పూర్తిచేయండి.

ఆ)

| | క్రియ | సమాపక క్రియ | అసమాపక క్రియ |
|---|---|---|---|
| ఉదా : | వచ్చు | వచ్చాను | వచ్చి |
| | | చదివాడు | |
| | | | తిని |
| | | నిలబడింది | |
| | రాయు | | |

SCERT TELANGANA

**ఈ ఉదాహరణలు చూడండి.**

1) పాప పాలు తాగింది. పాప నిద్ర పోయింది.

2) హరిణి హోంవర్క్ చేసుకున్నది. హరిణి అన్నం తింటున్నది.

**ఈ రెండు వాక్యాలను కలిపి రాస్తే ...**

1) పాప పాలు తాగి, నిద్ర పోయింది.

2) హరిణి హోంవర్క్ చేసుకొని, అన్నం తింటున్నది.

ఈ వాక్యాలలో ముందు జరిగిన పని లేదా క్రియ అసమాపక క్రియగా మారటం గమనించవచ్చు. తరువాత జరిగిన పనిలో ఏ మార్పు రాదు కాబట్టి సమాపక క్రియ అవుతుంది.

**ఇ) కింది వాక్యాలను కలిపి రాయండి.**

1) నేను బస్సు ఎక్కాను. బస్సులో గోదావరిఖని వెళ్ళాను.

___

2) కీర్తి గీతతో మాట్లాడింది. కీర్తి చెన్నైకి పోయింది.

___

3) మానస, కమల, మీనా కలిసారు. మానస, కమల, మీనా సినిమాకు పోయారు.

___

పిల్లలూ! మీకు రెండు వాక్యాలు కలిపి రాయడం తెలిసింది కదూ!

ఇప్పుడు రెండు వాక్యాలు కలిసి ఏర్పడిన వాక్యాన్ని ఎలా వేరువేరుగా ఎలా చేయవచ్చో చూద్దాం. కింది వాక్యాలను చూడండి.

1) టీచర్, మేఘన ఇంటికి వచ్చి, మాట్లాడారు.

2) సింహం ఎంతోసేపు ఎదురుచూసి, జింకను వేటాడింది.

3) అడవి జంతువులు అన్నీ కలిసి, సింహం దగ్గరకు వెళ్ళాయి.

ఇప్పుడు ఇవి వేరువేరుగా ఎలా ఉంటాయో చూద్దామా?

1) టీచర్ మేఘన ఇంటికి వచ్చారు. టీచర్ మేఘనతో మాట్లాడారు.

2) సింహం ఎంతోసేపు ఎదురుచూసింది. సింహం జింకను వేటాడింది.

3) అడవి జంతువులు అన్నీ కలిసాయి. అడవి జంతువులు సింహం దగ్గరకు వెళ్ళాయి.

ఇక్కడ వేరువేరుగా అయిన తరువాత వాక్యాలలోని అసమాపక క్రియలు ఎలా మారాయో గమనించండి. అన్నీ సమాపక క్రియలుగా మారాయి కదూ. ఇప్పుడు ఈ కింది వాక్యాలను వేరుచేసి రాయండి.

SCERT TELANGANA

* **కింది వాక్యాలను వేరుచేసి రాయండి.**

1) తాతగారు కుర్చీలో కూర్చొని, పత్రికలు చదువుతున్నారు.

_______________________________________________

2) ఇంటికి రాగానే కాళ్ళు చేతులు కడుక్కొని, లోపలికి రావాలి.

_______________________________________________

3) రహీం తమిళనాడు వెళ్ళి, తమిళం నేర్చుకొన్నాడు.

_______________________________________________

**ప్రాజెక్టు పని**

- ఏదైనా ఒక ప్రముఖ చారిత్రక స్థలానికి చెందిన విశేషాలు సేకరించి రాయండి. తరగతిలో ప్రదర్శించండి.




సత్యమే తల్లి, జ్ఞానమే తండ్రి
ధర్మమే సోదరుడు, దయయే స్నేహితుడు
వీరే మనిషికి నిజమైన బంధువులు.

**– చాణక్యుడు**

SCERT TELANGANA

# చదువు - ఆనందించు

## పారిపోయిన గిన్నెలు

విజయనగర రాజ్యంలో వరహాలయ్య అనే వ్యాపారి ఉండేవాడు. ప్రజలు తమ అవసరాలకోసం అతని దగ్గర అప్పు తీసుకునేవారు. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించడంలో కాస్త ఆలస్యమైతే బలవంతంగా ఎక్కువ డబ్బులు వసూలు చేసేవాడు. మరో ఆధారం లేక ఇబ్బంది కలిగినప్పటికీ ప్రజలు అతన్నే ఆశ్రయించేవారు. ఈ విషయం రాయలవారి ఆస్థానంలో ఉన్న తెనాలి రామకృష్ణుడికి తెలిసింది. ఎలాగైనా వరహాలయ్యకు బుద్ధి చెప్పాలనుకున్నాడు.

ఒకరోజు రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరికి వెళ్ళి "మా ఇంట్లో రేపు విందు జరుగుతుంది. అన్నం వండడానికి ఒక పెద్ద గిన్నె కావాలి" అని అడిగాడు. అందుకు వరహాలయ్య "రెండు బంగారు నాణేలు ఇస్తేనే అరువుగా గిన్నె ఇస్తాను" అన్నాడు. రామకృష్ణుడు సరేనని ముందుగానే రెండు బంగారు నాణేలు చెల్లించి గిన్నెను తీసుకువెళ్ళాడు.

రెండు రోజుల తరువాత రామకృష్ణుడు తాను తీసుకువెళ్ళిన గిన్నెతో పాటు మరో గిన్నెను కూడా వరహాలయ్యకు ఇచ్చాడు. "నువ్వు ఇచ్చిన గిన్నెకు నిన్న రాత్రి ఈ గిన్నె పుట్టింది" అని చెప్పాడు. 'రామకృష్ణుడు ఇంత అమాయకుడా?' అని వరహాలయ్య సంబరపడిపోయాడు. అతనెటువంటి వాడయితేనేం నాకు మాత్రం భలే లాభం అనుకున్నాడు.

వారం రోజుల తర్వాత రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరికి వెళ్ళాడు. "రేపు మా అమ్మగారి పేరుమీద అన్నదానం చేయాలనుకుంటున్నాను. నాకు కొన్ని గిన్నెలు కావాలి. ఇదివరకటిలాగే అద్దె చెల్లిస్తాను" అన్నాడు.

అందుకు వరహాలయ్య, "కొన్ని కాదు, నా దగ్గర ఉన్న అన్ని గిన్నెలూ ఇస్తాను" అన్నాడు సంతోషంగా. ఇంట్లో ఉన్న గిన్నెలన్నీ బండిమీద వేసి రామకృష్ణుడి ఇంటికి పంపించాడు. ఈసారి తనకు ఎంత లాభం కలుగుతుందో అని ఆశగా ఎదురు చూడసాగాడు వరహాలయ్య.

పది రోజులు గడిచిపోయాయి. రామకృష్ణుడు గిన్నెలు తిరిగి ఇవ్వలేదు. చివరకు వరహాలయ్యే అతని ఇంటికి వెళ్ళి గిన్నెలను గురించి అడిగాడు. అప్పుడు రామకృష్ణుడు "నువ్వు ఇచ్చిన గిన్నెలు నిన్నరాత్రి పారిపోయాయి" అని చెప్పాడు. "గిన్నెలు పారిపోవడం ఏమిటి? అంతా మోసం!" అంటూ అరిచాడు వరహాలయ్య. నేరుగా రాజుగారి దగ్గరికి వెళ్ళి రామకృష్ణుడిమీద ఫిర్యాదు చేశాడు.

రాజుగారు రామకృష్ణుణ్ణి పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరహాలయ్య గురించి కూడా వివరాలు సేకరించారు.

వరహాలయ్యతో "నీ గిన్నెకు మరో గిన్నె పుట్టడం నిజమయినప్పుడు గిన్నెలు పారిపోవడం కూడా నిజమేగా!" అన్నాడు రాజు.

వరహాలయ్య సిగ్గుతో తల దించుకున్నాడు. తనకు బుద్ధి చెప్పడానికే రామకృష్ణుడు ఇలా చేశాడని అర్థం చేసుకున్నాడు. అప్పటినుంచి వరహాలయ్య నీతిగా జీవించాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

# 6 మధుర వచనములు

**చదువండి - ఆలోచించి చెప్పండి.**

మంచి మాట మనలొ మంచినే పెంచును
మంచి పెరుగ మనిషి మంచి యౌను
చెట్టు కెరువు వేయ చెరుపక బలమిచ్చు
మంచి యెరువు గూర్చు మంచి ఫలము.

**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

1. మంచి ఎరువు దేనిని కూరుస్తుంది?
2. మనం మంచి వారం కావాలంటే పై పద్యం ప్రకారం ఏం చేయాలి?
3. మనిషి ఎప్పుడు మంచివాడవుతాడు?

SCERT TELANGANA

## పాఠం ఉద్దేశం

ఎంతో మంది కవులు మనుషుల జీవనాన్ని లోతుగా పరిశీలించారు. స్వంత అనుభవం మేరకు సత్యాలను గుర్తించారు. అలా పరిశీలించి, గుర్తించిన అనేక విషయాలను వారి గ్రంథాల్లో మన కొరకు రాసారు. అవన్నీ నీతి పద్యాలు. మనలను మంచిగా మలిచే అటువంటి ఉత్తమ పద్యాలను అందించడమే ఈ పాఠం ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'పద్య' ప్రక్రియకు చెందింది. కొన్ని నియమాలు, సూత్రాలకు లోబడి రాసేది పద్యం. ఈ పాఠంలో కవిత్రయం (నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన) రాసిన 'ఆంధ్రమహాభారతం'లోని పద్యాలు, శ్రీనాథ మహాకవి రాసిన 'హరవిలాసం'లోని పద్యం, కొఱవి గోపరాజు రాసిన 'సింహాసన ద్వాత్రింశిక'లోని పద్యం, చరిగొండ ధర్మన రాసిన 'చిత్రభారతం'లోని పద్యం, మొత్తం ఆరు పద్యాలు ఉన్నాయి.

## కవుల పరిచయాలు


(తెలుగులో మహాభారతాన్ని రాసిన వారిని కవిత్రయం అంటారు. కవిత్రయం అంటే నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱనలు).


(ఊహాచిత్రం)
11వ శతాబ్దం

**నన్నయ్య** : ఈయన రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి. ఆంధ్రమహాభారతంలో మొదటి రెండున్నర పర్వాలు రాసాడు. 'ఆంధ్రశబ్ద చింతామణి' అనేది ఈయన మరొక రచన.


(ఊహాచిత్రం)
13వ శతాబ్దం

**తిక్కన** : ఈయన నెల్లూరు మనుమసిద్ధి ఆస్థానకవి. ఆంధ్రమహాభారతంలోని పదిహేను (4వ పర్వం నుండి 18వ పర్వం చివర వరకు) పర్వాలు రాసి పూర్తిచేసాడు. ఈయన రాసిన మరొక గ్రంథం 'నిర్వచనోత్తర రామాయణం'.


(ఊహాచిత్రం)
14వ శతాబ్దం

**ఎఱ్ఱన** : ఈయన ప్రోలయ వేమారెడ్డి ఆస్థానకవి. ఆంధ్రమహాభారతంలో నన్నయ్య రాయగా మిగిలిన భాగాన్ని రాసాడు. అది మూడవ (అరణ్య) పర్వంలోని సగభాగం. 'ఉత్తర హరివంశం' అనేది కూడా ఈయన రచననే. 'నృసింహపురాణం' అనేది మరో రచన.


(ఊహాచిత్రం)
14-15వ శతాబ్దం

**శ్రీనాథుడు** : ఈయన సర్వజ్ఞ సింగభూపాలుని ఆస్థానకవి - విద్యాధికారి. మహాకవి పోతనకు సమకాలికుడు. కవి సార్వభౌముడుగా కీర్తిపొందినవాడు. 'కాశీఖండము', 'హరవిలాసము' మొదలగు అనేక రచనలను చేసాడు.

SCERT TELANGANA



(ఊహాచిత్రం)
15వ శతాబ్దం

**కొఱవి గోపరాజు** : ఈయన పల్లికొండ మహారాజైన రాణామల్లన ఆస్థానకవి. ముప్పైరెండు కథలతో కూడిన కథాకావ్యాన్ని రాసాడు. అదే 'సింహాసన ద్వాత్రింశిక' అనే గ్రంథం.



(ఊహాచిత్రం)
15వ శతాబ్దం

**చరిగొండ ధర్మన** : ఈయన ఓరుగల్లుకు ప్రధానమంత్రిగా పనిచేసిన ఎనుములపల్లి పెద్దనామాత్యున్ని ఆశ్రయించాడు. 'చిత్రభారతం' ఈయన ప్రముఖ రచన.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. విషయాన్ని ఊహించండి.
- పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీతలు గీయండి.
- అర్థంకాని విషయాల గురించి మీ మిత్రులతో చర్చించండి.
- పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు అర్థాలు' పట్టికను చూసి తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి. ఇంకా ఉంటే పెద్దలను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

## I



కం. తనయుండుఁ దల్లిదండ్రులు
పనిచిన పని సేయడేని, పలు కెడలఁ జే
కొనఁడేని, వాఁడు తనయుం
డనఁ బడునే? పితృధనమున కర్హుండగునే?

– నన్నయ్య



కం. ఒరులేమేమి యొనర్చిన
నరవర! యప్రియము తన మనంబున కగుఁదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పథములకెల్లన్

– తిక్కన

### ఆలోచించండి – చెప్పండి

1. తల్లిదండ్రుల పట్ల కొడుకు ఎలా ఉండాలి?
2. మనకు కష్టం కలిగించే పనులు ఏవి?

SCERT TELANGANA

# II

కం. క్షమయు నహింసయు సత్యము
సమతయు నింద్రియజయంబు శమముఁ బరిత్యా
గమును దపోలక్షణములు
గ్రమమున నన్నియును నూర్ధ్వగతి కారణముల్.

– ఎఱ్ఱన





తే.గీ. అంధకారి యరుంధతి నాదరించె
గౌరవంబున భేదంబు కలుగకుండఁ
బెద్దవారికి స్త్రీ పుం విభేదమేల
మాననీయంబు పుణ్యకర్మంబుగాక!

– శ్రీనాథుడు

**ఆలోచించండి – చెప్పండి**

1. మనిషికి గౌరవం దేన్ని బట్టి వస్తుంది?
2. మనిషికి ఉండాల్సిన మంచి లక్షణాలేవేవి?

# III

కం. ఎక్కడి నుండియొ కూడును
నిక్కములై తోచు నొక్కనిముసంబునఁ దా
మెక్కడికొ విరిసిపోవును
దక్కవు సంపదలు మేఘుడంబరము క్రియన్.

– కొఱవి గోపరాజు



SCERT TELANGANA



కం. శరణాగతుఁడగు వానిన్
గరుణం దనువైన నిచ్చి కావఁగ దగు భూ
వరునకుఁ బక్షికినై తన
శరీర మాంసంబు శిబి యొసంగఁడె కరుణన్

– చరిగొండ ధర్మన

**ఆలోచించండి – చెప్పండి**

1. సంపదను కవి దేనితో పోల్చాడు?
2. శిబి చక్రవర్తి గొప్పతనమేమిటి?

## తాత్పర్యాలు

1) తల్లిదండ్రులు చేయుమన్న పనిని చేయని కొడుకు, తల్లిదండ్రుల మాటలను వినకుండా ఉండేకొడుకు – కొడుకు అని అనబడుతాడా? అంటే అనబడడు. వాడు సరైన కొడుకు కాదు అని అర్థం. అట్లాంటివాడు తల్లి / తండ్రి సంపాదించిన ధనానికి వారసుడుకాడు అని భావం.

2) ఇతరులు ఏయే పనులు చేస్తే తన మనసుకు ఇష్టంగాకుండా / కష్టంగా ఉంటుందో, తాను ఇతరులపట్ల ఆయా పనులను చేయకుండా ఉండాలి. అలా వారిని కష్టపెట్టకుండా ఉండడమే సరైన ధర్మము.

3) ఇతరులను క్షమించుట, హింస చేయకుండా ఉండుట. సత్యము పలుకుట, అందరిపట్ల సమభావన కలిగి ఉండుట, ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండుట, మనోనిగ్రహంతో ఉండుట, త్యాగము చేయుట అనేవి తపస్సు చేసే వాడికి ఉండాల్సిన లక్షణాలు. ఇవి క్రమంగా అలవాటైతే దేవునిలో లీనమయ్యేట్లు చేస్తాయి. మోక్షగతికి కారణాలు అవుతాయని తాత్పర్యం.

4) వ్యక్తి గౌరవానికి తాను చేసుకున్న మంచి పనులే కీలకం. అంతేకాని స్త్రీయా, పురుషుడా అనే తేడాలు గౌరవించడానికి అర్హతలు కావు. ప్రపంచానికి ఆది దేవుడైన శివుడే సప్తఋషులతోపాటు అరుంధతికీ సమాన గౌరవాన్ని ఇచ్చాడు. పెద్దవారెప్పుడూ స్త్రీ పురుష భేదాలను చూడరు. అంటే మన పుణ్యకర్మలే మనకు గౌరవాన్ని ఇస్తాయి అని భావం.

5) ఆకాశంలో మేఘాలు ఎక్కడి నుండో వచ్చి నిజంగా అక్కడ ఉన్నాయా అనిపిస్తాయి. రెండో నిమిషంలో మళ్ళీ ఎటో తలా ఒకవైపు వేరయిపోతాయి. ఒక్కటిగా ఉండవు. సంపద కూడా అంతే, ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళ్ళిపోతుందో తెలియదు అని భావం.

6) నీవే దిక్కు అని మన దగ్గరికి వచ్చిన వాడిని కరుణతో కాపాడాలి. అవసరమైతే మన శరీరం కూడా త్యాగం చేయాలి. ఎలాగంటే తనను కాపాడుమని వచ్చిన పావురాన్ని శిబి కాపాడుతానన్నాడు. అందుకు ఆ శిబిచక్రవర్తి తన శరీరమాంసమంతా కరుణతో ఇచ్చాడు. పావురాన్ని కాపాడాడు.

SCERT TELANGANA

# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**

1) ఈ పాఠం ద్వారా మీరు ఏయే విషయాలను అనుసరించాలో చెప్పండి.

2) పాఠంలోని పద్యాలను చదువండి. వాటి భావాలను చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) ఈ పాఠంలోని ఒక పద్యం పాదాలు తారుమారు అయ్యాయి. వాటిని పద్య క్రమంలో పెట్టండి.**

గమును దపోలక్షణములు

క్షమయు నహింసయు సత్యము

గ్రమమున నన్నియును నూర్ధ్వగతి కారణముల్

సమతయు నింద్రియ జయంబు శమముఁ బరిత్యా.

**ఆ) కింది పద్యపాదాలు / వాక్యాలు ఏ పద్యాల్లో ఉన్నాయో చెప్పండి / రాయండి.**

1) పుణ్యకర్మలు గౌరవానికి అర్హతలు.

2) పెద్దవారికి స్త్రీ పుం విభేదమేల.

3) తన మనసుకు కష్టమన్పించే పనులు ఇతరులపట్ల చేయరాదు.

4) కరుణం దనువైన నిచ్చి కావఁగదగు.

**ఇ) కింది పద్యాన్ని చదువండి. తప్పు '×' ఒప్పు '✓' లను బ్రాకెట్లలో సూచించండి.**

నిక్కమైన మంచి నీలమొక్కటిచాలు

తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల

చదువ పద్యమరయ చాలదాఒక్కటి

విశ్వదాభిరామ వినురవేమ.

*- వేమన శతకం*

SCERT TELANGANA

1) ఈ పద్యం వేమన శతకంలోనిది కాదు. ( )

2) మంచి పద్యమొకటి చాలు. ( )

3) మెరిసే రాళ్ళే మంచివి. ( )

4) మెరిసే రాళ్ళకంటే ఒక మంచి నీలం గొప్పది. ( )

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

1) 'పరమ ధర్మపథము' అంటే ఏది?

2) తల్లిదండ్రుల ఆస్తికి ఎలాంటి కొడుకు అర్హుడు?

3) శరణాగతుల పట్ల కరుణను ఎలా చూపించాలి?

4) మంచి మనిషికి తపోలక్షణాలు ఉండాలి. అవి ఏవి?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబును రాయండి.**

1) మనిషి అనుసరించాల్సిన ఉత్తమ లక్షణాలను గూర్చి సొంతమాటల్లో రాయండి.

### సృజనాత్మకత

**అ) కింది ప్రశ్నకు జవాబును రాయండి.**

1) మీ పాఠశాలలో జరుగబోయే పద్యపఠన పోటీ కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానిస్తూ ఒక ఆహ్వానపత్రం రాయండి.

## III. భాషాంశాలు

### పదజాలం

**అ) కింద ఇచ్చిన పదాలను ఉపయోగించి సొంతవాక్యాలను రాయండి.**

1) క్షమ : ______________________

2) సమత : ______________________

3) శరణాగతి : ______________________

SCERT TELANGANA

ఆ) కింద కొన్ని పదాలున్నాయి. వాటికి సరిపడా అర్థాలూ ఉన్నాయి. ఏ పదానికి ఏది సరైన అర్థమో గుర్తించి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కొడుకు | అంధకారి | పైలోకగతి | ఒరులు | హింసచేయకపోవడం |
| ఇతరులు | అహింస | తనయుడు | శివుడు | ఊర్ధ్వగతి |

| పదాలు | | అర్థాలు |
|---|---|---|
| 1) ______ | = | ______ |
| 2) ______ | = | ______ |
| 3) ______ | = | ______ |
| 4) ______ | = | ______ |
| 5) ______ | = | ______ |

ఇ) కింది ప్రకృతి పదాలకు ఎదురుగా సరైన వికృతి పదాలను రాయండి.

| | | |
|---|---|---|
| 1. గౌరవము | అ) నిమిషము | ______ |
| 2. పుణ్యము | ఆ) పక్కి | ______ |
| 3. నిమిసము | ఇ) గారవము | ______ |
| 4. పక్షి | ఈ) పున్నెము | ______ |

## వ్యాకరణాంశాలు

అ) కింది పదాలను చదువండి.

అమ్మ + అమ్మ → అమ్మమ్మ

నువ్వు + ఆగు → నువ్వాగు

మేము + ఉన్నాం → మేమున్నాం

ఏమి + ఏమి → ఏమేమి

పైన ఎడమవైపు రెండేసి పదాలు ఉన్నాయి. అలా ఉన్న రెండు పదాలను కలిపి రాస్తే ఒక పదంగా మారింది. అలా మారిన పదాలు కుడివైపుకు ఉన్నాయి.

ఇలా ఒక అర్థవంతమైన పదంలో ఉన్న రెండు పదాలను అర్థవంతంగా వేరుచేస్తే పదాలను 'విడదీయడం' అని అంటారు.

రెండు అర్థవంతమైన పదాలను ఒక్కటిగా కలిపిరాస్తే పదాలను 'కలిపిరాయడం' అంటారు.

SCERT TELANGANA

**ఆ) కింది పదాలను కలిపి రాయండి.**

1) తాను + ఒరులకు = ____________________

2) తాము + ఎక్కడికి = ____________________

3) మేఘుడు + అంబరము = ____________________

4) తనువు + ఐన = ____________________

**ఇ) కింది పదాలను విడదీసి రాయండి.**

1) పథములకెల్లన్ = __________ + __________

2) అర్థుండగునే = __________ + __________

3) తల్లిదండ్రులు = __________ + __________

4) విభేదమేల = __________ + __________

**ప్రాజెక్టు పని**

- మీరిప్పటి వరకు చదువని శతకాల్లోని పద్యాలను కనీసం మూడింటిని సేకరించండి. వాటి భావాన్ని తెలుసుకొని రాయండి. తరగతిలో ప్రదర్శించండి.




వాగ్భూషణమ్ భూషణమ్!
(మనిషికి మంచి మాట
ఒక ఆభరణము)


– భర్తృహరి

SCERT TELANGANA

# 7 నా బాల్యం

*– గాంధీజీ*

కింది బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులను చెప్పండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

1. పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2. అహింస అనగానే గుర్తుకు వచ్చే వారెవరు?
3. ఆయనను గౌరవంగా మనం ఏ పేర్లతో పిలుస్తాం?

**పాఠం ఉద్దేశం**

మహాత్ముల జీవితాలు అందరికీ ఆదర్శం. వారి అనుభవాలు మంచి ప్రవర్తనకు, లక్ష్యసాధనకు ప్రేరణ కలిగిస్తాయి. అటువంటి గొప్పవాడైన గాంధీజీ బాల్యం అనుభవాలను తెలియజేసి విద్యార్థులలో ప్రేరణ కలిగించటమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'ఆత్మకథ' ప్రక్రియకు చెందినది. ఒక వ్యక్తి తన జీవితం గురించి తానే చెప్పుకుంటే ఆత్మకథ అవుతుంది. ఈ పాఠం వేమూరి రాధాకృష్ణగారు అనువాదం చేసిన గాంధీ మహాత్ముని 'సత్యశోధన' ఆత్మకథకు అనుసరణ.

## రచయిత పరిచయం



**02-10-1869**

**30-01-1948**

మనమంతా జాతిపిత, మహాత్మ, బాపూజీ అని గౌరవంతో పిలుచుకునే గాంధీజీ పూర్తి పేరు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధి. ఈయన గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించాడు. తల్లి పుత్లీబాయి, తండ్రి కరమ్‌చంద్. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో శాంతి, అహింసలను ఆయుధాలుగా చేసి దేశ ప్రజలందరిని ఏకతాటిపైకి తెచ్చి, మనదేశాన్ని విదేశీ చెరనుండి విడిపించిన, ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలమైన నాయకుడు. హింద్ స్వరాజ్, మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రూత్ వంటి ఎన్నో రచనలు చేశాడు. మనమంతా గర్వించదగ్గ మహానుభావుడు.

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే పాఠ్య సారాంశాన్ని వినండి. బొమ్మ ద్వారా తెలుసుకున్న విషయాలను పాఠంతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీతగీయండి.
- గీతగీసిన పదాలకు అర్థాలను పదపట్టిక, నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకోండి.

# I



అప్పుడు నాకు ఏడు ఏండ్ల వయసు. మా నాన్నగారు రాజకోటకు కోర్టు సభ్యునిగా వెళ్ళారు. నేను ఒక మామూలు విద్యార్థిని. ఎవరితోనూ అబద్ధం చెప్పిన గుర్తులేదు. ఎవరన్నా ఎగతాళి చేస్తారేమో అని భయంగా ఉండేది. బడి పుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదువుదామనే కోరిక ఉండేది కాదు. ఒకసారి మా తండ్రిగారు శ్రవణ పితృభక్తి నాటకం పుస్తకం కొన్నారు. శ్రద్ధగా ఆ పుస్తకం చదివాను. ఆ రోజుల్లో చెక్కల బాక్సుకు అమర్చిన అద్దంలో చిత్రాలు చూపిస్తూ కొందరు ఇంటింటికి తిరుగుతూ ఉండేవారు. వాళ్ళు చూపించిన చిత్రాల్లో అంధులైన తన తల్లిదండ్రుల్ని కావడిలో కూర్చోబెట్టుకొని యాత్రకు వారిని మోసుకుపోతున్న శ్రవణుని బొమ్మ నాపై చెరగనిముద్ర వేసింది. శ్రవణుడు చనిపోయినప్పుడు అతని తల్లిదండ్రుల కరుణాత్మకమైన రోదన యిప్పటికీ జ్ఞాపకం ఉన్నది.

తరువాత ఇంకొక నాటక కంపెనీ వచ్చింది. వాళ్ళ నాటకం చూసేందుకు నాకు అనుమతి లభించింది. అది హరిశ్చంద్ర నాటకం. కలలో హరిశ్చంద్రుడు కనపడుతూ ఉండేవాడు. అందరూ సత్యహరిశ్చంద్రులు ఎందుకు కాకూడదు అని అనుకునేవాణ్ణి. హరిశ్చంద్రుడు పడ్డ కష్టాలు తలచుకుని ఎన్ని ఆపదలు వచ్చినా సత్యం పలకవలసిందేనని అనుకునేవాణ్ణి.

నా హృదయంలో యిప్పటికీ శ్రవణుడు, హరిశ్చంద్రుడు జీవించే ఉన్నారు.

మొదటి తరగతిలోనో లేక రెండో తరగతిలోనో ఉన్నప్పుడు దొరాబ్జీ ఎదల్జీగిమీ హెడ్ మాష్టరు. విద్యార్థులకు ఆయన అంటే ఎంతో ఇష్టం. పెద్ద తరగతి విద్యార్థులకు వ్యాయామం, క్రికెటు తప్పనిసరి చేశాడు. నాకు అవి యిష్టంలేదు. నేను వాటిలో పాల్గొనేవాణ్ణి కాదు. ఆ రోజుల్లో చదువుకు, వ్యాయామానికి ఏ మాత్రం సంబంధంలేదని నేను అనుకునేవాణ్ణి. విద్యతోబాటు అంటే మానసిక శిక్షణతోబాటు వ్యాయామం శారీరక శిక్షణ కూడా, విద్యార్థికి అవసరమని యిప్పుడు అనిపిస్తుంది.

**ఆలోచించండి - చెప్పండి**

1. చెరగని ముద్ర వేయడం అంటే నీకేం అర్థమయింది?
3. హరిశ్చంద్ర నాటకం చూసి గాంధీజీ ఏమనుకున్నారు?

# II

చదువుకునేటప్పుడు అందంగా వ్రాయడం నేర్చుకోవలసిన అవసరం లేదనే తప్పు అభిప్రాయం ఉండేది. కాని దక్షిణాఫ్రికాకు వెళ్ళిన తరువాత, అక్కడి వకీళ్ళు అక్కడి ప్రజలు ముత్యాల్లాంటి అందమైన అక్షరాలు వ్రాస్తూవుంటే చూచి

SCERT TELANGANA

సిగ్గుపడ్డాను. వంకరటింకర అక్షరాలు అసంపూర్ణ విద్యకు చిహ్నంగా భావించాలనే భావం అప్పుడు నాకు కలిగింది. తరువాత నా అక్షరాల్ని అందంగా రాయాలని ఎంతో ప్రయత్నించాను. కానీ వ్యవహారం చేయి దాటిపోయింది. దస్తూరి మార్చుకోలేకపోయాను. నన్ను చూచి ప్రతి బాలుడు, బాలిక జాగ్రత్తపడాలని కోరుతున్నాను.

విద్యార్థులు ఒక భాషను శాస్త్రీయంగా అభ్యసిస్తే మిగతా భాషలు సులభతరం అవుతాయి. అసలు హిందీ, గుజరాతీ, సంస్కృత భాషలు ఏకభాషలేనని చెప్పవచ్చు. అదే విధంగా ఫారసీ, అరబ్బీ భాషలు ఏకభాషలే. గుజరాత్, హిందీ బెంగాలీ, మరాఠీ, మొదలైన భారతీయ భాషలు నేర్వాలంటే సంస్కృతం నేర్చుకోవడం చాలా అవసరం. అలాగే ఉర్దూలో మంచి ప్రవేశం కలగాలంటే ఫారసీ, అరబ్బీ భాషలు నేర్వాలి.

**ఆలోచించండి - చెప్పండి**

1. వ్యవహారం చేయిదాటిపోయింది అంటే నీకేం అర్థమయింది?
2. భాషలు సులభతరం ఎప్పుడవుతాయి?

## III

కొన్ని కారణాలవల్ల మా అన్న ఇరవై రూపాయలు అప్పుబడ్డాడు. ఈ అప్పు ఎలా తీర్చడమా అని మేమిద్దరం ఆలోచించాము. అతని చేతికి బంగారు మురుగు ఉంది. దానిలో ఒక తులం ముక్క తీయించడం తేలిక అని నిర్ణయించుకుని ఆ పనిచేశాం. అప్పు తీర్చాం. కాని ఈ పనిని నేను భరించలేకపోయాను. ఇక దొంగతనం చేయకూడదని నిశ్చయించుకున్నాను. అయితే నా మనస్సు శాంతించలేదు. తండ్రిగారికి చెప్పాలని అనిపించింది. కాని ఆయన ముందు నోరు విప్పి ఈ విషయం చెప్పేందుకు సాహసం కలుగలేదు. వారు కొడతారనే భయం లేదు. ఎందుకంటే మమ్మల్ని మా తండ్రిగారు ఎప్పుడూ కొట్టలేదు. బంగారు మురుగు విషయం చెబితే బాధపడుతారనే భయం పట్టుకుంది. ఏది ఏమైనా తప్పును అంగీకరిస్తేనే మనసు శాంతిస్తుందని విశ్వాసం కలిగింది. నాన్నగారికి బాధ కలిగించినా ఫరవవాలేదని భావించాను.



చివరికి ఒక చీటీ మీద జరిగిన తప్పంతా రాసాను. వెళ్ళి మా నాన్నగారికి ఇచ్చాను. ఇంతటి తప్పు చేసినందుకు తగినవిధంగా శిక్షించమని, ఇక ముందు దొంగతనం చేయనని శపథం చేశాను. ఇదంతా వ్రాసిన చీటీ వారి చేతికి ఇస్తున్నప్పుడు వణికిపోయాను. అనారోగ్యంతో ఆయన బల్లమీద పడుకుని వున్నారు. చీటీ వారి చేతికి ఇచ్చి ఎదురుగా నిలబడ్డాను. వారు చీటీ అంతా చదివారు. వారి కండ్ల నుండి కన్నీరు కారింది. ఆ కన్నీటితో చీటీ తడిసిపోయింది. ఒక్క

SCERT TELANGANA

నిమిషంసేపు కండ్లు మూసుకుని ఏమో ఆలోచించారు. తరువాత చీటీని చింపివేశారు. తండ్రికి కలిగిన వేదనను గ్రహించాను. అనుభవించిన వారికే ఆ ప్రేమ బోధపడుతుంది.

అసలైతే శాంతం, ఓర్పు మా తండ్రి స్వభావం కాదు. ఆయన కోప్పడతారనీ, దూషిస్తారనీ అనుకున్నాను. కాని ఆయన ప్రదర్శించిన శాంతితత్వం అద్భుతం. అందుకు కారణం దోషాన్ని అంగీకరించడమేనని నా విశ్వాసం. మళ్ళీ ఈ విధమైన తప్పు చేయను అని శపథం చేశాను. నేను దోషం అంగీకరించి ఇక చేయనని శపథం చేసినందువల్ల మా తండ్రి నన్ను విశ్వసించారు. వారికి నా మీద వాత్సల్యం ఎన్నో రెట్లు పెరిగిందని అర్థమైంది.

**ఆలోచించండి - చెప్పండి**

1. గాంధీజీ అప్పు ఎలా తీర్చారు?
2. మనసు ఎప్పుడు శాంతిస్తుందని గాంధీగారు అనుకున్నారు?

# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**

1) వివిధ భాషలు నేర్చుకోవడం పట్ల మీ అభిప్రాయం చెప్పండి.

2) మీకు నచ్చిన దేశనాయకుని గురించి చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం ఆధారంగా ఈ కింది వాక్యాలు ఏ పేరాలో ఉన్నాయో రాయండి.**

| వాక్యాలు | పేరా సంఖ్య |
|---|---|
| శ్రద్ధగా ఆ పుస్తకం చదివాను. | |
| అందరూ సత్యహరిశ్చంద్రులు ఎందుకు కాకూడదు. | |
| వంకరటింకర అక్షరాలు అసంపూర్ణ విద్యకు చిహ్నం. | |
| తప్పును అంగీకరిస్తే మనసు శాంతిస్తుందని విశ్వాసం | |

SCERT TELANGANA

ఆ) కింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

మహోన్నత నాయకత్వ లక్షణాలు మూర్తీభవించిన విశిష్టవ్యక్తి స్వామి రామానందతీర్థ. ఆయన కన్నడ ప్రాంతంలో జన్మించాడు. అందువల్ల కర్నాటక ప్రాంతంవారు ఆయనను తమ నాయకుడని భావించేవారు. ఆ తర్వాత ఆయన విద్యాభ్యాసం, రాజకీయ కార్యకలాపాలు మరాఠ్వాడలో కొనసాగాయి. కనుక మహారాష్ట్రులు స్వామీజీని తమ వాడనుకోవడంలో మరింత న్యాయం ఉన్నది. అయితే ఈ రెండింటికీ మించి స్వామీజీ రాజకీయ నాయకత్వం సంపూర్ణంగా వికసించి ఉన్నత శిఖరాలను అందుకున్నది మాత్రం తెలంగాణాలోనే. అందుచేత తెలంగాణా ప్రజలు స్వామీజీని తమ నాయకుడని గర్వంగా చెప్పుకుంటారు.

– స్వామి రామానందతీర్థ గురించి పి.వి.నరసింహారావు

1) పై పేరాలో ఎవరి గురించి ఉన్నది?
2) రామానందతీర్థ ఎక్కడ జన్మించాడు?
3) రామానంద తీర్థను తెలంగాణకు నాయకునిగా భావించడానికి కారణం ఏమిటి?
4) మహారాష్ట్ర వాళ్ళు స్వామీజీని తమవాడని ఎందుకు అనుకుంటారు?
5) రామానందతీర్థ గురించి పై మాటలు ఎవరన్నారు?

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

### స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.

1) మీకు నచ్చిన పుస్తకం గురించి రాయండి.
2) విద్యార్థికి చదువుతోపాటు వ్యాయామం అవసరం. దీనిపై మీ అభిప్రాయం రాయండి.
3) మంచి దస్తూరీ గురించి గాంధీగారి అభిప్రాయం ఏమిటి?
4) నా బాల్యం పాఠ్య రచయిత గురించి రాయండి.

ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబును రాయండి.

1) గాంధీగారి ఆత్మకథ చదివారు కదా! దీని ద్వారా మీరు ఏఏ విషయాలు గ్రహించారో తెలుపండి.

### సృజనాత్మకత

1) గాంధీజీ ఆత్మకథ ద్వారా మీరు పొందిన స్ఫూర్తిని వివరిస్తూ, దీనిని తప్పకుండా చదవమని ప్రోత్సహిస్తూ నీ స్నేహితురాలికి / స్నేహితునికి లేఖ రాయండి.

SCERT TELANGANA

# III. భాషాంశాలు

## పదజాలం

**అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.**

1) అనుమతి : ______________________

2) దస్తూరి : ______________________

**ఆ) కింది పదాలకు సరైన అర్థాన్ని గుర్తించండి.**

1) శ్రవణకుమారుని తల్లిదండ్రులు అంధులు. ఏవీ కనిపించేవి కాదు. (     )

ఎ) చెడ్డవారు    బి) గుడ్డివారు    సి) పెద్దవారు

2) ఆపదలు చెప్పిరావు. వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి. (     )

ఎ) సంతోషాలు    బి) సుఖాలు    సి) కష్టాలు

3) మనం చేసేపని మీద మనకు విశ్వాసం ఉండాలి. అప్పుడే మంచి ఫలితం రాబట్టగలం. (     )

ఎ) నమ్మకం    బి) గురి    సి) పట్టుదల

4) ఇతరులను దూషించి బాధపెట్టకూడదు. (     )

ఎ) కోపించి    బి) తిట్టి    సి) కొట్టి

## వ్యాకరణాంశాలు

**అ) కింది వాటిని పరిశీలించండి.**

1) వారు + ఉండిరి = వారుండిరి.

2) ఎవరికి + ఎంత = ఎవరికెంత

3) ఇంక + ఒకరు = ఇంకొకరు

పై ఉదాహరణల్లో రెండేసి పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడటం గమనించారు కదా! ఈ విధంగా రెండు అర్థవంతమైన పదాల కలయికనే 'సంధి' అంటారు.

*** కింది పదాలను కలిపిన విధానాన్ని పరిశీలించండి.**

1) నేడు + ఇక్కడ = నేడిక్కడ (డ్+ఉ+ఇ) = ఇ(డి)

2) వారు + ఇచ్చట = వారిచ్చట (ర్ + ఉ + ఇ) = ఇ(రి)

పై మొదటి పదంలో (నేడు) చివరి అచ్చు 'ఉ'; రెండవ పదం (ఇక్కడ)లో మొదటి అచ్చు 'ఇ'. 'ఉ' కారానికి 'ఇ'కారం కలిసినప్పుడు 'ఇ'కారమే నిలబడింది. అంటే సంధి జరిగిందన్నమాట. దీనినే 'సంధి' అంటారు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

* **కింది పదాలను కలిపి రాయండి.**

1) సెలవు + ఇచ్చి = ______________

2) మీరు + ఎవరు = ______________

3) పది + ఇంతలు = ______________

4) ఏది + ఐనా = ______________

5) పట్టిన + అంత = ______________

## ప్రాజెక్టు పని

♦ వివిధ పత్రికల్లో వచ్చిన ప్రముఖుల వివరాలను సేకరించి వాటి ఆధారంగా ఒక నివేదికను తయారుచేసి ప్రదర్శించండి.




విద్య కల్పవృక్షం వంటిది.
తల్లివలె రక్షించును.
తండ్రివలె హితమును బోధించును.
కీర్తిని వ్యాపింపజేయును.
ఐశ్వర్యమును ఒసగును.

– భోజచరితం

SCERT TELANGANA

# చదువు - ఆనందించు

## విద్యా మార్గదర్శకులు



### 1. మహాత్మా జ్యోతీరావు పూలే :

సార్వత్రిక ప్రాథమిక విద్య పూలే లక్ష్యం. పూలే దృష్టిలో కుల, మత, లింగ బేధాలు లేకుండా ప్రతి వ్యక్తికి విద్యను అందించడమే సార్వత్రిక విద్య. సామాజిక మార్పుకు దోహదపడేదే అసలైన విద్య అని, సమాజంలోని అసమానతలను, అసాంఘిక శక్తులను తొలగించడంలో విద్య ముఖ్యమైన ఆయుధమని ఆయన అభిప్రాయం. పాఠ్య ప్రణాళిక (కరికులమ్) నిత్యం ఎదురయ్యే సామాజిక అవసరాలను తీర్చే విధంగా ఉండాలి. పిల్లలకు ప్రత్యక్ష అనుభవాలు కల్పించేదిగా ఉండాలి. పాఠ్య ప్రణాళికలో ఆరోగ్య విద్య భాగంగా ఉండాలి. విద్య జ్ఞానంతో పాటు దేశభక్తి, ఆత్మగౌరవం, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంచేలాగా పాఠ్యప్రణాళికలను రూపొందించాలని ఆయన ఆశించాడు. స్వయంగా ఉపాధ్యాయుడైన మహాత్మా జ్యోతీరావు పూలె ప్రతి ఒక్కరికీ విద్య అందాలని సార్వత్రిక ప్రాథమిక విద్యకోసం నిరంతరం శ్రమించాడు.



### 2. మహాత్మా గాంధీ :

విద్య జాతి నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుంది అనేది గాంధీజీ అభిప్రాయం విద్య అంటే కేవలం చదువడం, రాయడం (అక్షరాస్యత) మాత్రమే కాదు. విద్య శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసాన్ని కలుగజేసేది. విద్య జ్ఞానాన్ని సంపాదించడానికి తొలిమెట్టు. నైతికత లేని జ్ఞానం సమాజానికి హానికరం. కాబట్టి నైతిక విలువలతో కూడిన జ్ఞాన సముపార్జన ఉండాలని గాంధీజీ అన్నాడు. విద్య అనేది కేవలం ఉపాధికోసమో, హెూదాకోసమో నేర్చేది మాత్రమే కాదు విద్య వ్యక్తిలో సమగ్ర మూర్తిమత్వ వికాసాన్ని కలుగజేయాలి. ఆంగ్లంలో విద్యాబోధనను గాంధీజీ వ్యతిరేకించాడు. అది మనదేశంలో మననే పరాయివాళ్ళను చేస్తుందని ఆయన భావన. మాతృభాషలోనే విద్యాభ్యాసం సాగాలని అన్నాడు. విద్యపైన తనకున్న అభిప్రాయాలన్నింటినీ క్రోడీకరించి 1937లో నయీతాలీమ్ (బేసిక్ ఎడ్యుకేషన్)ను రూపొందించాడు. అందులో చాలా అమూల్యమైన విషయాలను తెలుపుతూ అక్షరాలతోపాటే పిల్లలకు హస్తకళలు, వృత్తి విద్యను నేర్పాలని సూచించాడు.



### 3. మౌలానా అబుల్ కలాం ఆజాద్ :

విద్య అనేది విద్యార్థులలో శీల నిర్మాణం గావించేదిగా, వారిలో నైతిక, సాంస్కృతిక విలువలను పెంచేదిగా ఉండాలని అబుల్ కలాం ఆజాద్ అభిప్రాయం. సత్యం, న్యాయం, సమానత్వం, సహకారం (ఐకమత్యం), మర్యాద, ధైర్యం, వినయం అనే విలువలు వికసింపజేసేలా, పిల్లల్లో జాతీయ సమైక్యత భావనపెంచేదిగా విద్య ఉండాలన్నాడు. సార్వత్రిక ఎలిమెంటరీ విద్య ద్వారా నిరక్షరాస్యతను రూపుమాపాలని, కుల, వర్ణ, వివక్షతకు తావు లేకుండా అందరికీ సమాన విద్యావకాశాలను అందించడానికి, త్రి భాషా సూత్ర రూపకల్పన, అమలుకు కృషిచేసారు (కరికులమ్) పాఠ్యప్రణాళిక పిల్లల్లో స్వతంత్ర ఆలోచనను ప్రోత్సహించేలా, విచక్షణ జ్ఞానాన్ని పెంచేదిగా ఉండాలన్నాడు. పరీక్షా విధానం పిల్లలపైన ఒత్తిడి పెంచేలా ఉండరాదని, అన్ని స్థాయిలలో వ్యాయామ విద్య ఉండాలని ఆయన అభిప్రాయపడ్డాడు.



### 4. డా॥ బి.ఆర్.అంబేద్కర్ :


సార్వత్రిక ప్రాథమిక విద్య అనేది డా॥ బి.ఆర్.అంబేద్కర్ యొక్క స్వప్నం. ఎలాంటి భేదాలకు, వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరికీ విద్య అందించాలన్నాడు. ఆయన నేతృత్వంలో రచించబడిన రాజ్యాంగంలో ఆర్టికల్ 45 ప్రకారం పిల్లలందరూ బడిలోచేరి 14 సంవత్సరాలు పూర్తయ్యేవరకు వారికి ప్రభుత్వమే ఉచిత నిర్బంధ విద్యను అందించాలని చెప్పాడు. దాన్ని ఆధారంగా చేసుకొనే మనం ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని 2009లో అమలులోకి తెచ్చుకున్నాం. పిల్లలు మధ్యలో బడి మానివేయకూడదు. ప్రజలను నైతిక విలువలతో సంఘజీవిగా మార్చేదే అసలైన విద్య అంటాడు డా॥ బి.ఆర్.అంబేద్కర్. అణగారిన, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని దారపోసిన అంబేద్కర్ సామాజిక అసమానతలు తొలగడానికి అందరికీ విద్యను అందించడమే మార్గం అని చెప్పాడు.

SCERT TELANGANA

# 8 మ్రోడు మొర

– మామిండ్ల రామగౌడు

**కింది బొమ్మను చూడండి. ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

1. పై బొమ్మలో ఏమేమి ఉన్నాయి?
2. పిల్లలు ఏం చేస్తున్నారు?
3. మీరెప్పుడైనా ఇలా పచ్చని చెట్ల కింద ఆడుకున్నారా?
4. చెట్ల వలన మనకు ఉపయోగాలేమిటి?

## పాఠం ఉద్దేశం

చెట్లు మనిషికి జీవనాధారం. చెట్లవల్ల ప్రకృతి సమతుల్యత కాపాడబడుతుంది. సకాలంలో వర్షాలు కురువాలంటే, వాతావరణ కాలుష్యం తగ్గాలంటే చెట్లు ఉండాల్సిందే. కాని మనిషి తన అవసరాల కోసం, ఆనందాల కోసం, ఆడంబరాల కోసం విచక్షణారహితంగా చెట్లను నరుకుతున్నాడు. చెట్ల గొప్పతనాన్ని తెలుపుతూ వాటిని కాపాడుకోవాలని చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'వచన కవిత' ప్రక్రియకు చెందినది. ఛందో నియమం లేని స్వేచ్ఛా కవిత్వం వచన కవిత. ఇది భావం ప్రధానంగా కవితాత్మక పంక్తులలో సాగుతుంది.

ఈ పాఠం మామిండ్ల రామగౌడు రాసిన 'కవితా సుధాలహరి' అనే కవితా సంకలనం నుండి తీసుకోవడం జరిగినది.

## కవి పరిచయం



14-01-1943

06-06-2003

తెలంగాణ ఆధునిక కవులలో మామిండ్ల రామగౌడు ఒకరు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఈయన రుద్రూరు మండలంలో బాలమ్మ, మల్లాగౌడు దంపతులకు జన్మించాడు.

శబరిమాత శతకం, నరసింహ శతకం, కవి గౌడప్ప శతకం వంటి భక్తి, నీతి శతకాలతో పాటు రసతరంగిణి, కవితా సుధాలహరి, గౌడ ప్రబోధం మున్నగు రచనలు వెలువరించాడు.

సుకవి సుధాకర, మధురకవి, కవికోకిల వంటి బిరుదులు, పలు సత్కారాలు అందుకున్నాడు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చదివే కవితను వినండి. మీరూ చదువండి.
- మీ టీచర్ చెప్పే సారాంశాన్ని వినండి. బొమ్మ ద్వారా తెలుసుకొన్న విషయాలను సారాంశంతో పోల్చుకోండి.
- గేయాన్ని చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకోండి.

SCERT TELANGANA

## I

ఎన్ని వసంతములు నిలకు
నేతెంచిన ఫలితమేమి?
ఎన్ని పర్వదినములు నా
కెదురుగ నిలబడిన నేమి?

చిగురించని మ్రోడును మది
రగిలించెడు గోడునైతి
నాకై విలపింతు రెవరు
నా మొర నాలింతురెవరు

పచ్చగ నున్నప్పుడు నా
పజ్జ జేరి మెచ్చుకొనిరి
నరకి నరకి నన్ను సగము
నరకమునకు పంపించిరి



### ఆలోచించండి - చెప్పండి

1. ఎన్ని వసంతాలు వచ్చిన నాకు లాభమేముంది? అని చెట్టు అనడానికి కారణమేమిటి?
2. నాగోడు వినడానికి ఎవరూ లేరు అన్న చెట్టు మాటలను బట్టి మీకేమి అర్థమైంది.



## II

నా కొమ్మల చెరబట్టిరి
నా రెమ్మల నులివెట్టిరి
నన్ను పీల్చి పిప్పి చేసి
నరులానందము పొందిరి

నేను నిండుగా నుండగ
నేల తల్లి పులకించెను
మమతల పన్నీరు చిలికి
మాధవుండు వలపించెను

SCERT TELANGANA

గుబురుల మాటున దాగియు
కొదమ కోయిలలు కూసెను
ఝుమ్మని తుమ్మెద గణమ్ము
లెమ్మెకాండ్ర వలె నెగసెను

**ఆలోచించండి - చెప్పండి**

1. నేలతల్లి ఎప్పుడు ఆనందిస్తుంది?
2. చెట్టు బాధపడడానికి కారణాలేమిటి?

## సారాంశం

ఎన్ని వసంతాలు ఈ భూమిపైకి వచ్చినా నాకు లాభమేముంది? ఎన్ని పండుగలు వచ్చినాకాని ఉపయోగమేముంది?

నేను ఎండిపోయి, మొద్దుగా మారిన మోడునే కానీ మనస్సును రగిలించగలను, ఆలోచింపజేయగలను. నాకై ఎవరూ ఒక కన్నీటి చుక్కను రాల్చరు. నా గోడు ఎవరు వింటారు?

నేను కొమ్మలతో, ఆకులతో కళకళలాడుతున్నప్పుడు అందరు నా దగ్గరకు వచ్చి నన్ను మెచ్చుకున్నారు. ఇప్పుడు నన్ను సగం సగం నరుక్కుంటూ వచ్చి నరకానికి పంపుతున్నారు.

నా కొమ్మలు నరికి అవసరాలు తీర్చుకుంటున్నారు. నారెమ్మలను నలిపివేస్తున్నారు. మానవులంతా నన్ను పూర్తిగా వాడుకుంటూ పీల్చి పిప్పి చేస్తున్నారు. ఆనందాన్ని పొందుతున్నారు.

నేను పళ్ళు, కాయలతో నిండుగా ఉన్నప్పుడు నేలతల్లి పులకించి పొంగిపోయింది. ప్రేమానురాగాల అత్తరులు చల్లి మాధవుడు (భగవంతుడు) సైతం ఇష్టపడ్డాడు. (అంటే ఇప్పుడు రక్షించడానికి దిక్కెవరూ లేరని అర్థం).

నేను పచ్చగా ఉన్నప్పుడు నా గుబురుల సందుల్లో యవ్వనంతో ఉన్న కోయిలలు మత్తుగా కూశాయి. తుమ్మెదల గుంపులు సొగసుకాండ్ర (అందగాళ్ళవలె) ఝుమ్మని నాదాన్ని అందంగా ఆలపించాయి.

SCERT TELANGANA

# ఇవి చేయండి

## I. అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నకు జవాబు చెప్పండి.**

1) ఈ పాఠం ద్వారా మోడుగా మారిన చెట్టు మొర విన్నారు కదా! చెట్టు ఆనందంగా ఉండటానికి మీరు ఏం చేస్తారు?

## ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) ఈ కింది కవితా పంక్తులను సరిచేసి రాయండి.**

నేల తల్లి పులకించెను
మాధవుండు వలపించెను
నేను నిండుగా నుండగ
మమతల పన్నీరు చిలికి

**ఆ) కింది కవితా పంక్తులలోని ప్రాసపదాలను గుర్తించి రాయండి.**

ఉదా: నాకై విలపింతురు నెవరు?

నా మొర నాలింతురెవరు?

నా కొమ్మల చెరబట్టిరి
నా రెమ్మల నులివెట్టిరి
నన్ను పీల్చి పిప్పిచేసి
నరులానందము పొందిరి

**ఇ) ఈ కింది గేయం చదువండి. ఖాళీలు పూరించండి.**

బావులు కుంటలు చెరువులు
బాగుగాను నిండినపుడె
పంటలన్ని గ్రామమందు
బాగుగాను పండునపుడె

ఎండకాలమంత పోయె
ఎండలట్లే యుండిపోయె
ఇంకెప్పుడు వానలంచు
ఎదురు చూచుచుండె జనము

*- వానకారు, తిగుళ్ళ వేంకటేశ్వర శర్మ*

1) పంటలు ______________ నిండినపుడె పండును.

2) ఎండాకాలంలో ______________ కాయును.

3) జనము ______________ కోసం ఎదురు చూచుచుండిరి.

4) ఈ గేయాన్ని ______________ రాశారు.



SCERT TELANGANA

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

1) 'నాకై ఎవరు ఒక కన్నీటి చుక్కను రాల్చరు' అని చెట్టు ఎందుకన్నది?

2) 'ఇప్పుడు నన్ను సగం సగం నరకుకుంటూ వచ్చి నరకానికి పంపించారు' అన్న చెట్టుమాటలను బట్టి మీకేమి అర్థమైంది.

3) చెట్టును భగవంతుడు ఎప్పుడు ఇష్టపడ్డాడు?

4) కోయిల కూతలు, తుమ్మెదల ఝుంకారాలు ఎప్పుడు వినిపిస్తాయి?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబును రాయండి.**

1) చెట్లను నరకడం వలన కలిగే నష్టాలేమిటో వివరించండి.

### సృజనాత్మకత

1) 'పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు' నినాదానికి తగినట్లు ఒక పోస్టర్ తయారుచేయండి.

(లేదా)

2) మొక్కలు నాటడం ఆవశ్యకతను గురించి ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణ రాయండి.

## III. భాషాంశాలు

### పదజాలం

**అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.**

ఉదా : పర్వదినం =

దీపావళి పర్వదినమున మా ఇల్లంతా సందడిగా ఉంటుంది.

1) మెచ్చుకొనుట : ______________________

2) విలపించుట : ______________________

**ఆ) కింద గీతగీసిన పదాలకు అర్థాలను రాయండి.**

1) నా గోడు వినేవారు ఎవరూ లేరు.

2) మన మదిలో ఎన్నో ఆలోచనలు ఉంటాయి.

SCERT TELANGANA

## వ్యాకరణాంశాలు

**అ) కింది వాక్యాలను చదువండి. ఏ కాలంలో ఉన్నాయో రాయండి.**

1) రాజు రేపు హైదరాబాద్ వెళ్తాడు. ______________________

2) సుధ పాఠం చదివింది. ______________________

3) సాత్విక బొమ్మలు గీస్తున్నది. ______________________

**ఆ) కింది వాక్యాల్లోని సమాపక, అసమాపక క్రియలను గుర్తించి రాయండి.**

1) మాధవి గుడికి వెళ్ళి, దేవుడిని దర్శించుకున్నది.

2) శేఖర్ టీవి చూస్తూ, అన్నం తింటున్నాడు.

3) రాధ నడుస్తూ, మాట్లాడుతుంది.

4) విమల పాటపాడుతూ, నాట్యం చేస్తుంది.

5) కమల బాగా చదివి, మంచి మార్కులు తెచ్చుకుంది.

| అసమాపక క్రియ | సమాపక క్రియ |
|---|---|
| | |

**ఇ) కింది పదాలను విడదీసి రాయండి.**

1) నరులానందము = ______________ + ______________

2) నాకెందుకో = ______________ + ______________

3) జరిగిందంతా = ______________ + ______________

4) దేవాలయం = ______________ + ______________

**ఈ) కింది పదాలను కలిపి రాయండి.**

1) ఇది + ఏమిటి = ______________________

2) వీళ్ళు + ఎంత = ______________________

3) రాజ + ఇంద్రుడు = ______________________

4) ఎక్కడ + ఉన్నారు = ______________________

5) మధుర + ఆనందం = ______________________

SCERT TELANGANA

## ప్రాజెక్టు పని

- మీ గ్రామంలో / మీ ప్రాంతంలో కొత్తగా ఎన్ని మొక్కలు నాటారో సర్వేచేసి నివేదిక రాయండి.

## మీకు తెలుసా?

మన దేశం ఒక పుణ్యభూమి. ఈ దేశంలో భారతీయులు ప్రకృతి ఆరాధనలో భాగంగా చెట్టును, పుట్టను, గుట్టను, పశుపక్ష్యాదులన్నింటినీ పూజిస్తారు, గౌరవిస్తారు. ప్రతి పూజ, నోము, పండుగల వెనుక పూర్వులు ఒక గొప్ప సామాజిక కోణాన్ని, చారిత్రక సత్యాన్ని, ప్రాకృతిక మార్పులను సంకేతాల రూపంలో మనకు అందించారు. సర్వమానవాళి సుఖంగా ఉండాలనే కోరికతోపాటు, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలనే సందేశాన్ని అందించారు. అంతేకాకుండా ప్రకృతిలోని మార్పులకు అంటే ఋతు, కాలమార్పులకనుగుణంగా ఏ పదార్థాలు తీసుకోవాలి? ఏ వేషధారణ ఉండాలి? అనే విషయాలకు నియమాలను జోడించారు.

మనం జరుపుకునే ఉగాది, వినాయకచవితి, బతుకమ్మ, సంక్రాంతి పండుగలన్నీ కూడా ప్రకృతి, ఋతు మార్పులకనుగుణంగా జరుపుకునే పండుగలే! దసరా, దీపావళి పండుగలు అధర్మంపై ధర్మం సాధించిన 'విజయాని'కి సంకేతంగా జరుపుకునే పండుగలు. మన పండుగలు సమాజానికి మనిషికీ, ప్రకృతికీ మనిషికీ మధ్య ఉండే సంబంధాన్ని తెలిపే సాంస్కృతిక వారసత్వ సంపద అని చెప్పవచ్చు. ఈ పండుగల్లో 'బతుకమ్మ' ప్రకృతి ఆరాధనకు నిలువెత్తు సాక్ష్యం. తంగేడు, గునుగు, గుమ్మడి ఒకటేమిటి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ఒక చోట పెట్టి, ఊరంతా ఆడడం సామాజిక సమైక్యతకు, సమరస భావానికి నిదర్శనమని చెప్పవచ్చు. అందరూ కలిసి ఆడిపాడడం, చక్కని పలకరింపులు, తీయని మాటలు అన్నీ ఒక అద్భుతమైన జీవనసారం. ప్రకృతి ఆరాధనే మానవ జీవన మనుగడకు ఆధారమనే సందేశాన్ని అందిస్తుంది. మన పూర్వులు పర్యావరణ పరిరక్షణకు ఆనాడే శ్రీకారం చుట్టారు. వినాయక చవితి, ఉగాది, హోళీ అన్నీ కూడా ప్రకృతిమాతకు మనం చేసే ఆరాధన అని చెప్పవచ్చు.

SCERT TELANGANA

**నీతి**

వృక్షో రక్షతి రక్షితః –
చెట్లను మనం కాపాడితే
అవి మనలను
కాపాడుతాయి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## చదువు - ఆనందించు

### సమయస్ఫూర్తి

ఇతరులకు సాయపడే మనస్తత్వం ఉన్నవాడు రామానందుడు. ఆ గ్రామంలో ఉన్న సోముడితో అతనికి పరిచయం ఉంది. సోముడు గుడ్డివాడు. కాబట్టి సోముడికి సాయపడాలనుకున్నాడు. సోముడు అంగవైకల్యాన్ని అధిగమించి జీవితంలో స్థిరపడాలంటే ఏదైనా విద్య నేర్పించడం అవసరమని గ్రహించి, తన సంపాదనలో కొంత ఖర్చు చేసి ఒక సంగీత విద్వాంసుడి దగ్గర చేర్పించాడు.

భగవంతుడు దయామయుడు. సోముడికి కళ్ళు ఇవ్వలేకపోయినా గొంతులో మాధుర్యాన్ని ఇచ్చాడు. నిరంతరసాధనతో సోముడు కొద్ది కాలంలోనే గురువు మన్ననలను పొందాడు.

సోముడు రామానందుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ "మొదట నువ్వు సాయపడతానంటే ఎంతో కొంత డబ్బు ఇచ్చి తాత్కాలిక సాయం చేస్తావనుకున్నాను. ఇలా శాశ్వతసంపద అందజేస్తావనుకోలేదు. నీలా ప్రతి ఒక్కరూ ఆలోచిస్తే బాగుంటుంది. అంగవైకల్యం ఉన్నవారికి తాత్కాలిక సాయంగాని, సానుభూతిగాని పెద్దగా ఉపయోగపడదు. ఆత్మస్థైర్యం పెంచే నీ సాయం కొండంత అండ" అంటూ రామానందుణ్ణి ఆలింగనం చేసుకున్నాడు సోముడు.

"నా మనస్సుకు పుట్టిన బుద్ధితో నాకు చేతనైనంత సాయం చేశాను. ఇందులో కృతజ్ఞతలు చెప్పుకోవాల్సినంత గొప్పతనం లేదు. ఇచ్చి పుచ్చుకోవడమే మానవ జీవితం. రేపటి రోజు ఈ సంగీతాన్ని నలుగురికీ నేర్పి ప్రతిభావంతుల్ని వెలికి తీస్తావు. ఈ రోజు నేను అందజేసినది రేపు నువ్వు నలుగురికి పంచుతావు ఇది నిజం కదా!" అంటూ తల నిమిరాడు రామానందుడు.

రామానందుడి ఆప్యాయతకు సోముడి కళ్ళు చెమర్చాయి. "అన్నా! నువ్వు చెప్పినట్టే ఈ శాశ్వత సంపదను నలుగురికి పంచుతాను" అన్నాడు సోముడు.

"ఈ రాజ్యంలో రాజుగారు కళాప్రియులు. అతని దగ్గర నీ ప్రతిభ చూపించి సంగీత కళాశాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుందాం" అంటూ అభయమిచ్చాడు రామానందుడు.

సోముడితో కొద్దిరోజుల సావాసంవల్ల రామానందుడికి కూడా సంగీతంలో ప్రవేశం కలిగింది. సోముడిలో ఒంటరితనం పోగొట్టేందుకు రామానందుడు తనకు తీరిక దొరికినప్పుడల్లా వచ్చి సోముడితో సంగీత సాధన చేస్తుండేవాడు. చివరకు రామానందుకు కూడా సంగీతంలో ప్రావీణ్యం సంపాదించాడు.

ఒకరోజున రామానందుడు సోముడ్ని వెంటపెట్టుకుని సంగీత ప్రదర్శన ఇచ్చేందుకు రాజుగారి కోటకు చేరుకున్నాడు. ప్రవేశ ద్వారం దగ్గర అడ్డంకులు ఎదురయ్యాయి. రాజదర్శనం అంత తేలిక కాదన్నారు కాపలాదారులు.

కాపలా భటులు లంచం ఆశిస్తున్నట్టు గ్రహించిన రామానందుడు రాజుగారు ఇచ్చే కానుకల్లో సగం ముట్టచెబుతామని ఒప్పందం కుదుర్చుకున్నాడు.

SCERT TELANGANA

రాజాస్థాన ప్రవేశం కలిగింది. రాజుగారి అనుమతితో సంగీత ప్రతిభను ప్రదర్శించారు. చూసిన వారంతా చప్పట్లతో జేజేలు పలికారు.

రాజు సంతృప్తి చెంది చెరో వంద బంగారు నాణేలు ఇద్దరికి బహూకరించాడు.

రామానందుడు తన వాటాలో యాభై నాణేలను లెక్కించి రాజుగారికి తిరిగి ఇవ్వబోయాడు.

రామానందుడి చర్య రాజుగారిని అవమానించేట్టు ఉండడంతో రాజుగారికి కోపం వచ్చింది. పక్కనే ఉన్న మంత్రి కలగజేసుకుని 'నువ్వు చేస్తున్న పని ఏమిటి?' అని నిలదీసాడు.

"క్షమించండి! నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా?" అని ధైర్యంగా అడిగాడు రామానందుడు.

రాజుగారికి కోపం చల్లారింది. రామానందుడి చేతల్లో ఏదో ఆంతర్యం ఉందని గ్రహించి "ముందు అబద్ధం చెప్పు. అది మాకు సబబుగా అనిపించకపోతే మీ తల కోట గుమ్మానికి వేలాడుతుంది" హెచ్చరికగా చెప్పాడు.

"అబద్ధం వినండి! మేమిద్దరం గుడ్డివాళ్ళమనే సానుభూతితో చెరో వంద బంగారునాణేలు కానుకగా ఇచ్చారు. నాకు ఒక కన్ను కనిపిస్తోంది. నా మిత్రునికి రెండు కళ్ళూ కనిపించవు. అతనికి వంద నాణేలు ఇచ్చినప్పుడు న్యాయంగా యాభై నాణేలు మాత్రమే నేను తీసుకోవాలిగా అందుకే తిరిగి యాభై నాణేలు మీకు అందించింది" అన్నాడు రామానందుడు.

రాజు సంతృప్తి చెందాడు. 'అయితే ఈ సారి నిజం చెప్పు' అన్నాడు రాజు.

"మీరు నటనా సార్వభౌములు. గొప్పగా నటించగలరు. అందులో ఇప్పుడు నటిస్తున్న గుడ్డివాడి పాత్ర అమోఘంగా ఉంది. తోటి కళాకారుడ్ని ప్రోత్సహించడం కళాకారుడిగా నా ధర్మం. అందుకే యాభై నాణేలు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వచూపింది" అన్నాడు రామానందుడు.

ఒక్కసారిగా రాజుగారి ముఖ కవళికలు మారిపోయాయి. "నేను గుడ్డివాడిగా నటిస్తున్నానా! రుజువేంటి?" కోపంతో అడిగాడు.

అప్పుడు కాపలా భటుల లంచాల గురించి తెలియజేస్తూ, "కోటలో జరుగుతున్న అవినీతి చర్యలను చూడలేని మిమ్మల్ని గుడ్డివాడిగా అంచనా వేయడంలో తప్పులేదుగా! అదే రుజువు," అన్నాడు రామానందుడు.

అవినీతి బండారాన్ని సమయస్ఫూర్తితో తెలియజేసిన రామానందుడిని మెచ్చుకొన్నాడు. మరిన్ని కానుకలతో ఆ ఇద్దరినీ సత్కరించాడు రాజుగారు.

ఆ కానుకలతో సంగీత కళాశాల స్థాపనకు పూనుకున్నాడు రామానందుడు.

SCERT TELANGANA

# పదాలు - అర్థాలు

### అ

అంగన = స్త్రీ

అంగీకరించు = ఒప్పుకొను

అంధులు = గుడ్డివారు, కళ్ళుకనపడనివారు

అభ్యసించు = నేర్చుకొను, తెలుసుకొను

అతిథి = తిథి వార నక్షత్రాలు చూడకుండా వచ్చేవాడు

అధికం = ఎక్కువ

అనర్థం = కీడు

అనారోగ్యం = జబ్బు

అనుచరులు = తోడుగా ఉండువారు

అవలీల = తేలిక, సునాయాసం

అసంపూర్ణం = పూర్తికానిది

అస్తమయం = కనబడకపోవు

అహంకారం = గర్వం

### ఆ

ఆపదలు = కష్టాలు

ఆరగించు = భుజించు

ఆర్తి = దుఃఖం

ఆలకించుట = వినుట

### ఎ

ఎగతాళి = గేలి, పరిహాసం

ఎగసెను = పైకిలేచెను

ఎమ్మెకాడు = విలాసవంతుడు, అందగాడు

### ఏ

ఏండ్లు = సంవత్సరాలు

### ఐ

ఐకమత్యం = ఒక్కటిగా ఉండడం, కలిసి మెలిసి ఉండుట

### ఓ

ఓర్పు = సహనం

### క

కరుణ = దయ

కపోతం = పావురం

కుప్పించు = ఊపిరి బిగబట్టి, కాళ్ళు బిగదన్ని ఎగురుట

కూడు = అన్నం

కొదమ = దృఢం, లేత

### గ

గణం = సమూహం, గుంపు

గుబురు = దట్టం, సమూహం, గుంపు

గోడు = బాధ, దుఃఖం

SCERT TELANGANA

**ఞ**

జ్ఞాపకం = గుర్తు, స్మృతి

**చ**

చిత్రాలు = బొమ్మలు

చిమ్ముట = మీటుట, చల్లుట

**త**

తత్వం = స్వభావం

**ద**

దస్తూరి = చేతిరాత

దానం = తనకుగల ధనమంతా ఇచ్చుట

దుస్థితి = చెడు పరిస్థితి

దూషించుట = తిట్టుట

దోషం = తప్పు

**ధ**

ధన్యుడు = తరించినవాడు

**న**

నరుడు = మానవుడు

నిశ్చయం = నిర్ణయం

నేల = భూమి

**ప**

పజ్జ = ప్రక్కన, దగ్గర

పథం = దారి, తోవ

పరిహారం = విడుపు

పన్నీరు = అత్తరు

పళ్ళెరం = పళ్ళెం, కంచం

పితృ = తండ్రి, పిత

పెడచెవినబెట్టు = విననిపించుకోకపోవడం

ప్రదర్శన = చూపుట

**బ**

బేల = అమాయకమైన స్త్రీ

**మ**

మది = మనస్సు, బుద్ధి

మార్గం = దారి, తోవ

మర్యాద = సమ్మానము

మసలుట = మెలగుట

మాటు = చాటు, మరుగు

మొర = ఆర్తనాదం, ఆపదలో విన్నపం

మ్రోడు = స్థాణువు, మొండి, మొద్దు, ఎండిపోవు

**య**

యాగం = యజ్ఞం

యాత్ర = జాతర

**ర**

రగిలించు = నిప్పు ముట్టించు

SCERT TELANGANA

| వ | | |
|---|---|---|
| వర్ణించు | = | వివరించు, పొగడు |
| వలపు | = | కోరిక, మోహం |
| వ్యవహరించు | = | పిలుచు |
| విముక్తి | = | విడుదల |

| స | | |
|---|---|---|
| సంగమం | = | కలయిక |
| సమీపము | = | దగ్గర |
| స్వలాభం | = | సొంతలాభం |
| సున్నితం | = | కచ్చితం, మృదువైనది |

| శ | | |
|---|---|---|
| శాసనము | = | ఆజ్ఞ, చట్టం |

| క్ష | | |
|---|---|---|
| క్షేత్రం | = | స్థలం, ఆలయమున్న ప్రదేశం |

## పర్యాయపదాలు

| | | |
|---|---|---|
| అంగన | = | స్త్రీ, పడతి, ఉవిద |
| అడవి | = | కాన, అరణ్యం, వనం |
| అబద్ధం | = | అసత్యం, బొంకు |
| అలలు | = | తరంగాలు, కెరటాలు |
| ఆహారం | = | భోజనం, వంటకం |
| ఇల | = | భూమి, ధరణి, నేల |
| కరుణ | = | దయ, కనికరం, కృప |
| కోరిక | = | ఆశ, ఆకాంక్ష, ఇచ్ఛ |
| గుడి | = | ఆలయం, కోవెల |
| గురువు | = | ఉపాధ్యాయుడు, ఆచార్యుడు |
| దినం | = | పగలు, రోజు |
| నరకం | = | దుర్గతి, నిరయం, యమలోకం |
| పూలు | = | పుష్పాలు, విరులు |
| ఫలితం | = | ఆదాయం, రాబడి, సిద్ధి |
| బంగారం | = | సువర్ణం, కనకం, హేమం |
| మొర | = | మోర, ఆర్తధ్వని |
| మ్రోడు | = | మొద్దు, స్థాణువు, మొరడు |
| యుద్ధం | = | సమరం, రణం |
| విముక్తి | = | విడుదల, స్వేచ్ఛ, కైవల్యం |

SCERT TELANGANA

## నానార్థాలు

అక్షరం - నాశనంలేనిది, నీరు, ఓంకారం, పరబ్రహ్మం

ఇల - ఆవు, మాట, భూమి, బుధుని భార్య

ఉచ్చు - ఉరి, పన్నాగం

కలుగు - కన్నం, లభించు

కొమ్మ - స్త్రీ, వృక్షశాఖ

కోరిక - ఆశ, దిక్కు

చిత్రం - అద్భుతరసం, ఆశ్చర్యం, బొమ్మ

ధర్మం - పుణ్యం, న్యాయం, ఆచారం

పర్వం - పండుగ, గణువు, మహాభారత భాగం

పిండి - దినుసులపొడి, సమూహం

భిక్ష - కడికొలది అన్నము, కూలి, సేవ

మతి - మనస్సు, వాంఛ, బుద్ధి

వనం - అడవి, నీరు

వలపన్ను - వలవేయు, పన్నాగం

## ప్రకృతి - వికృతి

అక్షరం - అక్కరం

కష్టం - కస్తి

కోకిల - కోయిల

చిత్రం - చిత్తరువు

చిహ్నం - చిన్నె

పర్వం - పండుగ

భిక్షం - బిచ్చం

మతి - మది

విద్య - విద్దె

శక్తి - సత్తి

హృదయం - ఎద

పుస్తకం - పొత్తం

SCERT TELANGANA